తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
7 ఆగస్టు 2026
పేజీలు - 20

# జైపూర్ సింగరేణి ఎస్టీపీసీకి నైనీ బొగ్గు

- సింగరేణి చరిత్రలో చారిత్రక ఘట్టం



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 6 (జనంసాక్షి) : సింగరేణి చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం ఆవిష్కృతమైంది. ఒడిశా రాష్ట్రంలోని సింగరేణి నైనీ బొగ్గు గని నుంచి లోడ్ చేసిన తొలి బొగ్గు రైల్వే రేకు సుమారు 1,131 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేసి గురువారం ఉదయం మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపీ) కి చేరుకుంది. ఇతర రాష్ట్రంలోని సింగరేణి గని నుంచి తెలంగాణ రాష్ట్రానికి బొగ్గు సరఫరా కావడం సంస్థ చరిత్రలో ఇదే తొలిసారి కావడంతో ఎస్టీపీపీలో పండుగ వాతావరణం నెలకొంది.**

తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తుంది. బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా రాష్ట్ర ప్రగతికి తోడ్పడుతున్న సింగరేణి, ఇప్పుడు ఒడిశాలోని తన నైనీ గని నుంచి కూడా తెలంగాణకు బొగ్గు ను తీసుకురావడం చారిత్రాత్మక ఘట్టంగా తెలుస్తుంది. 59 గూడ్స్ రైల్ బాక్సుల్లో 4000 టన్నుల బొగ్గు నైనీ సమీప హిందోల్ రైల్వే సైడింగ్‌లో లోడ్ చేసిన తొలి రైల్వే రేకులో 59 దీూశచీ వేగన్ల ద్వారా సుమారు 4000 టన్నుల జి-10 గ్రేడ్ బొగ్గు తెలంగాణకు చేరింది. ఈ బొగ్గును రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం వినియోగించనున్నారు. ఒడిశా నుంచి తెలంగాణకు తొలి బొగ్గు రవాణా విజయవంతం కావడంలో సహకరించిన తెలంగాణ ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం, భారతీయ రైల్వేలు, సంబంధిత అధికారులు, ఉద్యోగులకు సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**తొలి రైల్వే రేకుకు ఘన స్వాగతం**

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి చేరుకున్న తొలి నైనీ బొగ్గు రైల్వే రేకుకు సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈడఎం) శ్రీ ఎం. తిరుమలరావు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కోల్ యార్డులో బొగ్గు అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ చిరంజీవి, జనరల్ మేనేజర్ శ్రీ నర్సింహారావు, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు శ్రీ రాజ్ కుమార్ , ప్రాతినిధ్య కార్మిక సంఘం నాయకులు, కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ శ్రీ జనప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీపతి గౌడ్, ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ నిర్మూలనకు విస్తృత అవగాహన కార్యక్రమాలు

- ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 18 వరకు ప్రచారం..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఎయిడ్స్ నిర్మూలన లక్ష్యంగా ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 18 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా స్థాయి ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

గ్రామస్థాయి సమావేశాలు, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన, ఇంటింటి ప్రచారం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్క్రీనింగ్ శిబిరాలు, బైక్ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. హెచ్ఐవీ, హెపటైటిస్-బి, సిఫిలిస్ పై ప్రజల్లో చైతన్యం పెంచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పోస్టర్లు, కరపత్రాలు, క్విజ్‌లు, వ్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, రెడ్‌క్రాస్, యువజన సంఘాలతో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లాలో 95-95-99 లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో ఏఆర్టీ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు మిగతా 16లో..

# స్టార్టర్ బాక్సుల చోరీ

- ఇప్పటికి పది మంది రైతులు బలి
- దొంగల బెడదతో కావలి కాసే పరిస్థితి లో రైతులు





**వెంకటాపూర్(రామప్ప) ఆగస్ట్ 6 (జనం సాక్షి):** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన రైతులు వెంకటాపూర్ చివారు చెందిన పొలాలల్లో ఉన్న స్టార్టర్ బాక్సులు పలుమార్లు దొంగలించిన దుండగులు,ఒక రైతు తన స్టార్టర్ బాక్స్ కు తాళం వేసుకోగా దుండగులు తాళం పగులగొట్టి రైతు యొక్క స్టార్టర్ బాక్స్ ను దొంగలించుకొని వెళ్ళడం జరుగుతుంది. ఇంకో రైతు యొక్క స్టార్టర్ బాక్స్ సెట్ మొత్తానికి దొంగలించుకొని వెళ్ళడం జరిగిందని కరెంట్ ఉన్న కూడా ఇలా తీసుకొని వెళ్తున్నారు అంటే కరెంట్ పని తెలిసిన వాళ్ళయినా లేదా చుట్టుపక్కల పడని రైతులనా ఇలా చేశారా?అనే అనుమానాలు రైతులు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే రైతులకు న్యాయం చేయాలని కోరారు.



# ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం

- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06(జనంసాక్షి ):** మలి దశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్ర సాధనలో పాలు పంచకున్న ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి. అహ్మద్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధి అలీబిన్ అహ్మద్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగలతో కలిసి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించి ప్రజలందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చిన మహనీయుడని అన్నారు. మహనీయుల ఆశయాల సాధనకు అందరం భాగస్వామ్యులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నదీమ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు



పరకాల (జనంసాక్షి): నాలుగు కోట్ల ప్రజలలో ఉద్యమ చైతన్యం రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త,తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసినా స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒంటేరు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ మనకు ఒక నాయకుడు కాదని ఆయన ఒక ఉద్యమం ఒక ఆలోచన 1969లోనే నీళ్లు నిధులు నియామకాలులో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కల తో సహా బయటపెట్టిన వ్యక్తి అని అన్నారు. తెలంగాణ మనది మనమే పరిపాలించుకోవాలని అన్న ఆయన మాటే ఈరోజు మన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు పోలేపాక చందు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్,కౌన్సిలర్స్ కొయ్యాడ శ్రీనివాస్,పాలకుర్తి శ్రీనివాస్, బొచ్చు సల్మాన్,ఐఐజ కార్యదర్శి జాఫర్ రిజ్వి, సమన్వయ కమిటీ సభ్యులు మేరుగు శ్రీశైలం,చందుపట్ల రాఘవ రెడ్డి,ఓబి సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, లక్కం వసంత,పంచగిరి హరి,గడ్డం శివకుమార్,పసుల భద్రయ్య,ఒంటేరు వరుణ్,బొచ్చు రాజు,జూపాక కిషన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఏఐఎస్ఎఫ్ నిరసన నిద్ర, నాయకుల అరెస్టు




జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాత్రి కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన నిద్ర చేపట్టారు. పోలీసులు అడ్డుకుని నాయకులను అరెస్టు చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ మాట్లాడుతూ హాస్టళ్లలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. శిథిల హాస్టళ్లకు సొంత భవనాలు, నాణ్యమైన ఆహారం, తాగునీరు, భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంగ మహేందర్, ఎంజాల రాజేందర్, సాయిరాం, బన్నీ, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- హనుమకొండ జిల్లాలో సిపిఐ పాదయాత్ర ప్రారంభం



కాజీపేట : ఆగస్టు 6(జనం సాక్షి) దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం ప్రారంభించిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం రోజున సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు హనుమకొండ జిల్లాలో పాదయాత్ర ప్రారంభం అయింది. జిల్లాలోని కాజీపేట పట్టణంలో ఈ పాదయాత్రను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ పాదయాత్ర కాజీపేటలోని వాటర్ ట్యాంక్ నుండి ప్రారంభమై కాజీపేట మార్కెట్, మడికొండ నుండి ధర్మ సాగర్ మండలం రాంపూర్, పెద్ద పెండ్యాల, ధర్మ సాగర్,సాయి పేట, ముప్పారం, పీచర, వేలేరు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాకంటక పాలన కొనసాగిస్తున్న బిజెపి పాలనకు వ్యతిరేకంగా దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. గతంలో సంవత్సర కాలం పాటు కొనసాగిన రైతు ఉద్యమంతో పాటు ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో పెద్ద ఎత్తున జరిగిన విద్యార్థి, యువజనుల ఆందోళననే ఇందుకు నిదర్శనం అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తిని క్రమబద్ధంగా దెబ్బతీసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని, సాధారణ పౌరులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని అన్నారు. ఆగస్టు 6 నుండి ప్రారంభమైన ఈ దేశవ్యాప్త పాదయాత్రలు వివిధ జిల్లాలు, గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కానుందని తెలిపారు. రైతాంగాన్ని పూర్తిగా విస్మరించారని,స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వడంలో విఫలమయ్యారని, రైతు సంక్షేమాన్ని దెబ్బతీశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇందులో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న బయ్యారం ఉక్కు కర్మాగారం, ములుగు గిరిజన విశ్వవిద్యాలయం వంటివి ఉన్నాయని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీలిమిటెడ్ తో సహా కీలకమైన జాతీయ, రాష్ట్ర సంపదను ప్రైవేటీకరించడానికి, సహజ వనరులను కార్పొరేట్ మిత్రులకు కట్టబెట్టడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. మోదీ పాలనలో పెరుగుతున్న నియంతృత్వ ధోరణులలో భాగంగా రాజకీయ వ్యతిరేకులను అణచివేయడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలను క్రమంగా నిర్వీర్యం చేయడం జరుగుతున్నాయి.వీటికి వ్యతిరేకంగా జరుగుతున్న సిపిఐ పోరు యాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, ఎన్. అశోక్ స్టాలిన్,బత్తిని సదానందం, ఉట్కూరి రాములు, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, ఏతబోయిన శ్రీనివాస్, కొట్టె వెంకటేశ్, శనిగరపు రాజ్ కుమార్, రాసమల్ల దీనా, గుంటి రాజేందర్, ప్రజానాట్యమండలి నాయకులు రొంటాల శ్యామ్,డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, మాలోతు మంగ, మమత, కుడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైద్య శిబిరం



చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి): చెన్నారావుపేట వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయం సమీపంలో చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజన ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 56 మంది వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ప్రతి నెల మొదటి గురువారం వయోవృద్ధులకు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి, ఉపాధ్యక్షులు వరంగంటి మల్లయ్య, కోశాధికారి వరంగంటి కుమారస్వామి, సిహెచ్ వో భద్రయ్య, సూపర్వైజర్ సువార్త, వైద్య సిబ్బంది సురేందర్, పుష్పలత, ఆశ కార్యకర్తలు అనిత, మంజుల, శ్రీలత, సుశీలతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాలు స్ఫూర్తిగా పనిచేయాలి

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న

### జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కమిషనర్



వరంగల్ ఈస్ట్, ఆగస్టు 06 (జనం సాక్షి) తెలంగాణ సిద్ధాంతకర్త, మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 93వ జయంతి సందర్భంగా బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు, ఆయన ఆశయాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా, ఎస్ఈ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, సీహెచ్ఓ లక్ష్మారెడ్డి, ఉప కమిషనర్లు బిర్రు శ్రీనివాస్, ప్రసన్నరాణి, సమ్మయ్య, కార్యదర్శి అనిల్ బాబు, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, అకౌంట్స్ అధికారి శివ లింగం, సూపరింటెండెంట్ బాకం సంతోష్, అన్ని విభాగాల సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు




తొర్రూరు/ నెల్లికుదురు, ఆగస్టు 6 (జనం సాక్షి ): ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురులో ఎన్ఎస్ఎస్ యూనిట్--1 , 2 ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. వీరస్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. విద్యార్థులు ఆయన జీవితం నుంచి క్రమశిక్షణ, సేవాభావం, నిబద్ధత వంటి విలువలను అలవర్చుకొని సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు మర్కకట్ల అనిల్ కుమార్, పెద్దూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి):**"స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించాలి" అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి అంశాన్ని క్రమబద్ధంగా అమలు చేయాలన్నారు. ప్రతి కార్యక్రమం 'మినిట్ టు మినిట్' ప్రణాళిక ప్రకారం ఎలాంటి అంతరాయం లేకుండా జరగాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా శాఖల వారీగా స్టాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని డీఈఓ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షామియానాలు, నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీరు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రాంగణంలో అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు అందించే సంక్షేమ ఫలాల పంపిణీకి సంబంధించిన జాబితాను సిద్ధం చేయాలన్నారు. వేడుకలకు ఆహ్వాన పత్రికలను సకాలంలో పంపిణీ చేయాలని తెలిపారు. వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభం నుంచి ముగింపు వరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చూడాలని ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సారూ సేవలు చిరస్మరణీయం



**కొడకండ్ల, ఆగస్టు 06 (జనం సాక్షి)** కొడకండ్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్దతెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ సేవలు ఈ తెలంగాణ రాష్ట్ర నికి చిరస్మరణీయంగా ఉంటాయని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో నీ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సారు జయంతి నీ పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి గ్రామ కార్యదర్శి ఆంజనేయులు తో కలిసి పుష్పలతో నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం దిశ దశ చూపినా దిక్సూచి సారే అని ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. త్వరలో మండల కేంద్రం లో ఆయన విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అందే అరుణ్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి టీకా

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ బ్యూరో, ఆగస్టు 06 (జనం సాక్షి):**ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం వరంగల్ సి.కె.ఎం. ఆసుపత్రిలో నిర్వహించిన తల్లిపాల అవగాహన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులు మరియు ప్రజలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శిశువు జన్మించిన మొదటి గంటలోపే వచ్చే ముర్రుపాలను తప్పనిసరిగా శిశువుకు పట్టించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు అవసరమైన పోషకాలను అందిస్తాయని తెలిపారు.తల్లిపాలు తాగిన పిల్లలకు డయేరియా, న్యుమోనియా, కామెర్లు (జాండిస్) వంటి వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతుందని, మెదడు ఎదుగుదల మెరుగుపడుతుందని, తల్లి-బిడ్డల మధ్య అనుబంధం బలపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా తల్లులకు ప్రసవానంతర రక్తస్రావం తగ్గడం, గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుకోవడం, స్థూలకాయం తగ్గడం, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మరియు టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.శిశువుకు మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తరువాత తల్లిపాలతో పాటు వయస్సుకు తగిన పరిపూరక ఆహారాన్ని అందించాలని సూచించారు. బాలింతలు తగినంత నీరు తాగుతూ, సమతుల్య పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లిపాల ఉత్పత్తి మెరుగుపడుతుందని తెలిపారు.అవసరానికి మించి తల్లిపాలు ఉత్పత్తి అయ్యే తల్లులు మిల్క్ బ్యాంక్‌కు పాలను దానం చేయాలని, ఆ పాలను అవసరమైన శిశువులకు అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. అలాగే తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు కంగారూ మదర్ కేర్ విధానాన్ని పాటించడం ద్వారా వెచ్చదనం, రక్షణ మరియు మెరుగైన ఎదుగుదల లభిస్తుందని వివరించారు.గర్భధారణ సమయంలోనే సాధారణ ప్రసవానికి మానసికంగా, శారీరకంగా సిద్ధం కావాలని, సాధారణ ప్రసవం ప్రతి తల్లికి జీవితంలో ఒక అద్భుతమైన అనుభూతి అని, అవసరం లేనప్పుడు శస్త్రచికిత్స ప్రసవాలను ప్రోత్సహించకూడదని సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తల్లిపాల ప్రాముఖ్యతతో పాటు కంగారూ మదర్ కేర్ విధానంపై రోల్ ప్లే ప్రదర్శించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి, సి.కె.ఎం. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లక్ష్మీదేవి జిల్లా సంక్షేమ అధికారిని రాజమణి, ప్రోగ్రామ్ అధికారులు డా. ఐ. ప్రకాష్, డా. రాజమౌళి, డా. సజిదా, డా. ఇక్తాదార్ అహమ్మద్, డా. అరుణ్ జోషి, ఆర్.ఎం.ఓ. డా. సృజన్ బాబు, యు.ఎఫ్.డబ్ల్యూ.సి. వైద్య అధికారి డా. దిలీప్ కుమార్, లెక్చరర్ ఇన్ కమ్యూనికేషన్ (డెమో) అబ్దుల్లా బాబా, డిప్యూటీ డెమో ఎస్. వెంకటేశ్వర్లు, నర్సింగ్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,ఆగస్టు 06 (జనంసాక్షి):**"తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి" అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి ఒక సిద్ధాంతాన్ని దిశానిర్దేశం చేశారన్నారు. ఆయన కలలు కన్న ప్రజల తెలంగాణను నిర్మించడమే గొప్ప నివాళి అని పేర్కొన్నారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లూరి మధు, వెంకీ యాదవ్, దాట్ల శ్రీను, బుచ్చయ్య, విజయ్, బొత్ రమేష్, రాజేష్, మాకోటి శ్వేత, ప్రభాకర్, కురిమిళ్ల శ్రీను, బొడ్డు రేణుక, పద్మ, అశోక్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**చిట్యాల, ఆగస్టు 06(జనం సాక్షి ):**మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మొగులోజు భగవత్ చారి మాట్లాడుతూ జయశంకర్ సేవలను గుర్తు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి నుండి తెలంగాణ సాధనలో చేసిన కృషి మరువలేనిది అని తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మొగులూరు అశోక్ చారి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కందాల స్వరూప మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి చారి మండల ప్రధాన కార్యదర్శి చిలుముల రాజమౌళి చారి యూత్ అధ్యక్షులు శృంగారపు రామ్ కుమార్ ఇంద్రాల రమేష్ చారి కల్వచర్ల యోగేందర్ చారి పోతుగంటి సంతోష్, వలబోజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజా యుద్ధనౌక గద్దర్

### పుల్ల మల్లయ్య



**చిట్యాల, ఆగస్టు 06( జనం సాక్షి):** మండల కేంద్రంలో గురువారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో సమాజాన్ని తన ఆటపాటలతో ఉద్యమానికి ఊపిరి పోసి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి కీలక పాత్ర పోషించిన గద్దర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు అనంతరం గద్దర్ చిత్రపటానికి అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పాటనే తూటాగా మలిచి పీడీత వర్గాల గొంతుకగా నిలిచి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజా యుద్ధనౌక గద్దరన్నారు. ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన ఉద్యమ కళాకారుడు, విప్లవ వీరుడు , కవి రచయిత గద్దర్ అని తెలిపారు. తన ఆట,పాటలతోసమాజాన్ని చైతన్య వంతులను చేసి చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచి తరతాలకు ఉద్యమ స్ఫూర్తిని అందించినా పోరాటాల పాలికేక గద్దర్ అని చెప్పారు. సమాజంలోని తాడిత పీడిత వర్గాల ప్రజలను తన పాటలతో మాటలతో చైతన్యవంతులను చేయడమే కాకుండా రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అణగారిన బలహీన వర్గాల గలం తెలంగాణ సాంస్కృతిక విప్లవ గాయకుడన్నారు. ఆయన వర్ధంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్,మండల ప్రచార కార్యదర్శి, కట్కూరి రాజు మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ గుర్రపు తిరుపతి పాముకుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

# కుబీర్‌లో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



**కుబీర్, ఆగస్టు 06, (జనంసాక్షి):** కుబీర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు విట్టల్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి నేతృత్వంలో ఈ వేడుకలను నిర్వహించారు. స్థానిక వివేకానంద చౌరస్తా వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, విట్టల్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ వేదికపై నాయకులు మాట్లాడుతూ.. ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ప్రజా నాయకుడని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కేక్ కటింగ్ అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కళ్యాణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ హైమద్, మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కందూరు సాయినాథ్, మాజీ జెడ్పిటిసి చవాన్ శంకర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌లతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, విట్టల్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జీపీడీపీ నిధుల కొరకు

# గ్రామపంచాయతీలో పనుల గుర్తింపు



**చింతలమాలపల్లి ఆగస్టు 6( జనం సాక్షి)** మండలంలోని బాబాసాగర్ గ్రామంలో గురువారం రోజున సర్పంచ్ దోసాంగుల సత్యక్క అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేసి జిపిడిపి నిధుల కొరకై బాబాసాగర్ గ్రామంలోని ప్రతి వాడకు ఉన్న సమస్యలను ఎంపిక చేయడం జరిగింది ప్రతి కుటుంబంలో ఇంకుడు గుంట కట్టుకోవాలని తెలిపారు వర్షాకాలం వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తం నుండి చెత్తను ఇష్టానుసారంగా వీధిలలో వేయకూడదని అన్నారు జిపిడిపి విధుల కొరకు ఎంపిక చేసిన పనులను దశలవారీగా పరిష్కరిస్తామని చర్చించారు ఇట్టి కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు నజీమ్ హుస్సేన్ గ్రామ ఉపసర్పంచ్ అజిమ్ హుస్సేన్ వార్డ్ మెంబర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్య తీర్చే అధికారులు కరువయ్యారు

### యేండ్లు గడుస్తున్న పట్టింపు లేదు




**కౌటాల ఆగస్టు 06 జనం సాక్షి** విద్యుత్ సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. గ్రామాల్లో ఎక్కడ చూసిన ఏదో ఒక సమస్యతో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. మండలంలోని ముత్తంపేట్ గ్రామ ఎస్టీ కాలనీలో గత కొన్ని యేండ్లుగాలో వొల్టేజ్ సమస్యతో ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారు.ఆ కాలనిలో బోర్లు పనిచేయవు,ఫ్యాన్లు తిరగవు, టివి,ఫ్రిజ్‌లు కాళిపోతున్నాయి. పలు మార్లు విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలకు చెట్లు ఆనుకొని ఉన్న చెట్లు నరికే వారు లేరు. నిత్యం డీటిఆర్‌ల వద్ద లోడ్ ఎక్కో అయి ఫిజులు పోతున్నాయి.కాలనీ ప్రజలు కరెంట్ సమస్య తో ఇబ్బంది పడుతుంటే అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన పై అధికారులు కాలనీ విద్యుత్ సమస్య బాగు చేయాలనీ కోరుతున్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలి

### జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



**గుడిహత్నూర్, ఆగస్టు, 6 ,(జనం సాక్షి ):** ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం గుడిహత్నూర్ మండలం తోషం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను, ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఆయన జీవితాంతం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. అనంతరం నాయకులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ్రాజా సభ్యుడు ఏలేటి అశ్విన్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం శేఖర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుధాగోని సుధాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మల్యాల కరుణాకర్, బండి దేవిదాస్ చారి, జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ అంబకంటి అశోక్, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కోలట్కర్ పరమేశ్వర్, బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి, టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు బెజ్జంకి అనిల్ కుమార్, మాజీ డీసీసీ కార్యనిర్వహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తొడసం దౌలత్ రావు, కళ్లెం విట్టల్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జల్కే పాండురంగ్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిట్యాల గంగన్న, మాజీ సర్పంచ్ వసంత్ రావు జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్ వినియోగంలో భద్రత పాటించాలి



వంటగ్యాస్ వినియోగంలో భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సింగరేణి సూపర్ బజార్ డివిజనల్ మేనేజర్ పాలకుర్తి రాజు సూచించారు. ఆర్కేపీ సింగరేణి సూపర్ బజార్ ఆధ్వర్యంలో ఇండేన్ ఎల్పీజీ భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సురక్ష ఎల్పీజీ రబ్బర్ ట్యూబ్‌ను ప్రతి ఐదేళ్లకోసారి మార్చుకోవాలని, గ్యాస్ సిలిండర్‌ను ఎల్లప్పుడూ నిలువుగా ఉంచాలని, వంట పూర్తయిన వెంటనే రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయాలని సూచించారు. ఇండేన్ సూచించిన భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చున్నారు. కార్యక్రమంలో ఇండేన్ గ్యాస్ సేల్స్‌మన్ కేడీవీ ప్రసాద్, సిస్టమ్ ఆపరేటర్ రాజు, డెలివరీ సిబ్బంది, గ్యాస్ వినియోగదారులు, గృహిణులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రోగనిరోధక టీకా



**లక్ష్మణ చందా, ఆగస్టు 6, (జనం సాక్షి)** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చింతల్‌చందా గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజాత శిశువులకు తల్లిపాల అవసరం, పాలిచ్చే విధానం, పాలిచ్చే తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లిపాలు--డబ్బా పాల మధ్య తేడాలను ఆరోగ్య సిబ్బంది వివరించారు. ప్రసవం జరిగిన గంటలోపే శిశువుకు ముర్రుపాలు పట్టించాలని, తల్లి రొమ్ము నుంచి తొలి రెండు నుంచి మూడు రోజుల పాటు వెలువడే పాలను ముర్రుపాలు అంటారని తెలిపారు. ఈ పాలలో పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంచే యాంటీబాడీలు సమృద్ధిగా ఉండి, శిశువుకు తొలి రోగనిరోధక టీకాలా పనిచేస్తాయని వివరించారు. శిశువు సమర్థవంతంగా పాలు తాగుతున్నాడో లేదో గుర్తించే సంకేతాలను తల్లులకు వివరించారు. ప్రతి 24 గంటల్లో కనీసం 8 నుంచి 10 సార్లు శిశువుకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. తల్లిపాలే శిశువు సంపూర్ణ ఎదుగుదలకు, ఆరోగ్యానికి అత్యంత శ్రేష్ఠమైన ఆహారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నటరాజ్ గౌడ్, ఆరోగ్య సహాయకుడు శివకృష్ణ గౌడ్, ఎంఈఓ రాజు నాయక్, ఏఎన్ఎం భారతి, గ్రామ సర్పంచ్ ఓడ్నాల వెంకట్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు శ్వేతా రెడ్డి, ఆశా కార్యకర్త కమల, ఆశా కార్యకర్త సునీత తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి కృషి చేద్దాం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,ఆగస్టు 6 (జనంసాక్షి):**"జయశంకర్ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి కృషి చేద్దాం" అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ లో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్తగా, తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన ఆశయాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ సేవలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం భూపాలపల్లి జిల్లాను "జయశంకర్ భూపాలపల్లి జిల్లా"గా నామకరణం చేసిందన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 6న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఆయన జయంతి వేడుకలు నిర్వహించడం ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దుబ్బపల్లి ఆర్అండ్ఆర్ కాలనీ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,ఆగస్టు 6 (జనంసాక్షి):**దుబ్బపల్లి ఆర్అండ్ఆర్ కాలనీ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ పనులు, జెన్కో ప్రాజెక్టు భూసేకరణ, విద్యుత్ పనులు, కన్వేయర్ బెల్ట్ నిర్మాణం అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పనుల్లో ఆలస్యం ఉండకూడదన్నారు. టెండర్ల ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా పనులు వేగవంతం చేయాలని సూచించారు. విద్యుత్ పనుల అంచనాల ప్రతిపాదనలు జెన్కోకు పంపి సవరించిన అంచనాలు పొందాలని తెలిపారు. ఆర్అండ్ఆర్ పరిహారం అర్హులైన నిర్వాసితులకు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే మంజూరై మరణించిన లబ్ధిదారులకు చట్టబద్ధ వారసుల ధ్రువపత్రాల ఆధారంగా చెల్లింపులు చేయాలని సూచించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెండింగ్ వినతులు త్వరగా పరిష్కరించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కన్వేయర్ బెల్ట్ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. భూసేకరణ కేసుల్లో సాదాబైనామా అంశాల్లో చట్టపరమైన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, అర్హత నిర్ధారణలో లోపాలు రాకుండా చూడాలని తెలిపారు. జెన్కోకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పీఆర్ ఈఈ విద్యాసాగర్, ఆర్డీఓ హరికృష్ణ, భూపాలపల్లి, గణపురం మండలాల తహసీల్దార్లు లక్ష్మి రాజయ్య, రాజేశ్వర రావు, ఏఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కు పోలీసు శాఖ ఘన నివాళి

### హాజరైన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,,ఆగస్టు 6 (జనంసాక్షి):**తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. గురువారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా జయశంకర్ సార్ జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఆవశ్యకతను దేశ విదేశాలకు చాటి ఉద్యమ స్ఫూర్తిని నింపారని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవితం యువతకు ఆదర్శమని, సమాజ సేవకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన, ప్రజా కేంద్రిత పోలీసు సేవలు అందించి ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ గా బాలాజీ

### మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ఉద్యోగులు.



**చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి):** చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ గా బాలాజీ బాధ్యతలు తీసుకున్నారు. గతంలో మండల స్పెషల్ ఆఫీసర్ గా పనిచేసిన జిల్లా పశు వైద్యాధికారి బాలకృష్ణ ఇటీవల పదవి విరమణ పొందారు. ఆయన స్థానంలో జిల్లా పశువైద్యాధికారిగా పనిచేస్తున్న బాలాజీని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ సత్య శారద ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ మేరకు ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్లు అనిల్ కుమార్, షాదాబ్, టైపిస్టు రఘునాథరెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు గొడిశాల వికాస్ గౌడ్, కత్తెరపల్లి రాజు, మహేష్, షాహెద్ పాషా, మల్లికార్జున్, సుప్రజ, స్వప్న, స్వరాజ్యం, అనిత, ఉపాధ్యాయులు రవి, రజిని, కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, కౌసర్, ఉమాదేవి, మంజుల, సిఆర్పిలు సంపత్, స్వామి, బాలు, శిల్ప, స్వప్న, అశోక్, ఆఫీస్ సబార్డినేట్లు రాజశేఖర్ సునీల్ పద్మ, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# బీజేపీ విధానాలకు ప్రజలే గుణపాఠం చెబుతారు

### సీపీఐ పాదయాత్ర ప్రారంభం




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,ఆగస్టు 6 (జనంసాక్షి):**ప్రజా వ్యతిరేక విధానాలతో దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ అన్నారు.సీపీఐ రాష్ట్ర పిలుపు మేరకు ఆగస్టు 6 నుండి 14 వరకు జిల్లా కేంద్ర కాలనీల్లో పాదయాత్రలు చేపడుతున్నామన్నారు. కొమురయ్య భవన్ నుండి కృష్ణ కాలనీ, యాదవ్ కాలనీలో పాదయాత్ర ప్రారంభించారు. నిత్యావసర ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతుల సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. సెప్టెంబర్ 1న "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఎంఎస్పీ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నూకల చంద్రమౌళి, ఎండి జాఫర్, నేరెళ్ల జోసెఫ్, భూక్య గణేష్, కంకల గట్టయ్య, గోలి లావణ్య, పొన్నగంటి లావణ్య, పల్లెల రజిత, గడ్డం స్వరూప, ఇటుకల శ్రీలత, పోతుగంటి స్వప్న, రాజేష్, సదానందం, పీక రవి, జనార్ధన్, రమేష్ చారి పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### యార అజయ్ రెడ్డి



**మొగుళ్ళ పల్లి జనం సాక్షి(ఆగస్టు 6):** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు యర అజయ్ రెడ్డి హైదరాబాద్ నాచారంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అజయ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని అన్నారు.ఆ మహనీయుడు మన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో జన్మించడం మన అదృష్టం. తెలంగాణ సమాజానికి ఆయన చూపిన దిశానిర్దేశం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాళ్ల సంతోష్ , వంగ బిక్షపతి, రాజ్ కుమార్ , మరియు అభిమానులు పాల్గొని ఆచార్య జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కు బిఆర్ఎస్, బీఆర్ఎస్వీ ఘన నివాళి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,ఆగస్టు 6 (జనం సాక్షి):**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పూర్ణచందర్, మాడ హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్వీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికాస్ ఒకేషనల్ కాలేజీలో విద్యార్థులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కొల్లోజు దిలీప్ కుమార్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన పేరుతో జిల్లా ఉండటం గర్వకారణమని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని యువతలో నింపిన మహనీయుడని కొనియాడారు. జయశంకర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ఏటీసీని సందర్శించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

## విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, క్రమశిక్షణపై సూచనలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అడ్వాన్సుడు టెక్నాలజీ సెంటర్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గురువారం సందర్శించారు. ఏటీసీలోని అత్యాధునిక సాంకేతిక వసతులు, శిక్షణా ప్రయోగశాలలు, విద్యార్థులకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి విద్య, శిక్షణ, భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం యువకుల విజయానికి కీలకమన్నారు. ఆధునిక టెక్నాలజీపై పట్టు సాధించి కొత్త నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిరంతరం నేర్చుకోవడం, క్రమశిక్షణతో లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. యువత చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిగరెట్, గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర వ్యసనాలకు అలవాటు పడకుండా విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. సత్సంగతులు, క్రమశిక్షణ, కృషి ఉంటే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీసీ ప్రిన్సిపాల్ జుమ్లానాయక్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్, ఏటీసీ సిబ్బంది, విద్యార్థులు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా రోడ్డు ప్రయాణికులకు ఇక్కట్లు



**సారంగాపూర్, ఆగస్టు 6(జనం సాక్షి)** ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లు గుంతల మయంగా మారడంతో వాహనదారులు ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు సారంగాపూర్ మండలం లోని కౌట్ల బి గ్రామంలో స్వర్ణ నుండి నిర్మల్ వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రహదారిపై అక్కడక్కడ గుంతలు ఏర్పాడంతో ప్రయాణికులు వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించవలసిన పరిస్థితి వచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అమీనాబాద్‌లో తల్లిపాల వారోత్సవాలు



**చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి ):** అమీనాబాద్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. పుట్టిన చిన్నారులకు వెంటనే ముర్రుపాలు తాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి యమున, అంగన్వాడీ టీచర్ రాధిక, పంచాయతీ కార్యదర్శి సుమలత, ఉపాధ్యాయులు అనూష, శైలజ, ఝాన్సీ రాణి, ఏఎన్ఎం పుష్ప, అశ కార్యకర్త రాధిక, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది

## జ్ఞాపికగా చిత్రపటం బహుకరణ



**చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపికగా అయన చిత్రపటాన్ని బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్, తిమ్మరాయుని పహాడ్ గ్రామ సర్పంచ్ ధారావత్ రమేష్ లు బహుకరించారు. గురువారం పెద్ది సుదర్శన్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ప్రత్యేకంగా తయారు చేయించిన ఆయన చిత్రపటాన్ని ఆమె సతీమణి పెద్ది స్వప్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రెడ్డిమాస్ కిషోర్, మద్దినేని జాన్ కిష్టఫర్, మంద చిన్ను, తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



**కుబీర్, ఆగస్టు 06, (జనంసాక్షి):** కుబీర్ మండలంలోని రంజని తండాకు చెందిన జాదవ్ కైలాస్ (42) అనే వ్యక్తి గురువారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కైలాస్ గత కొంతకాలంగా మద్యానికి బానిసై జీవితంపై విసుగు చెందాడు. ఈ క్రమంలోనే మనస్తాపానికి గురై తన నివాసంలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## విద్య, వైద్యం, ఉపాధి కోసం

# సీపీఐ ప్రజా పోరు యాత్ర ప్రారంభం



**రామకృష్ణాపూర్, ఆగస్టు06(జనంసాక్షి):** బద్లావ్ జరూరి హై – మార్పు రావాలిఅనే నినాదంతో విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన లక్ష్యంగా సీపీఐ చెన్నూరు నియోజకవర్గం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పోరు యాత్ర గురువారం మందమర్రిలో ప్రారంభమైంది. మందమర్రి మార్కెట్‌లోని అమరజీవి కామ్రేడ్ అబ్రహం స్తూపం వద్ద జరిగిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం, ఉపాధి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. యాత్రలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు.

# భైంసాలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

## 92వ జయంతి వేడుకలు



**భైంసా, ఆగస్టు 6 (జనం సాక్షి)** భైంసా పట్టణంలో శ్రీ కొత్తపల్లి జయశంకర్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర పోరాటం, ఆయన అందించిన సిద్ధాంతాలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఆయన పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొంటూ, ఆయన ఆశయాలు, విలువలను భావితరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజ అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరవై ఏళ్ల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 06(జనంసాక్షి):** మందమర్రి పట్టణంలోని 17వ వార్డులో దాదాపు ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న సేవరేజ్, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి పనులు గురువారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చొరవతో సింగరేణి అధికారులు ఈ పనులు చేపట్టారు. ఇటీవల స్థానికుల విజ్ఞప్తి మేరకు మంత్రి సమస్యను పరిశీలించి, సింగరేణి జీఎంకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పనులు పూర్తయితే సుమారు 30 కుటుంబాలకు ఉపశమనం కలగనుంది. సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి, సింగరేణి అధికారులు, యువ నాయకుడు జావిద్ ఖాన్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# హర్ ఘర్ తిరంగా ను ప్రతి ఇంటికి చేర్చాలి

### బీజేపీ నాయకురాలు డా. చందుపట్ల కీర్తిరెడ్డి పిలుపు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,ఆగస్టు 06 (జనంసాక్షి):**దేశభక్తి భావాన్ని ప్రతి ఇంటికి చేర్చే మహత్తర కార్యక్రమం "హర్ ఘర్ తిరంగా" అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి పేర్కొన్నారు. దీనిని విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులు ముందుండాలని పిలుపునిచ్చారు.గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశీధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశానికి డా. చందుపట్ల కీర్తి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన "హర్ ఘర్ తిరంగా" ఉద్యమం దేశవ్యాప్తంగా జాతీయ చైతన్యాన్ని బలోపేతం చేస్తోందన్నారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవచ్చు. యువతలో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించవచ్చని తెలిపారు. జాతీయ పతాకాన్ని ఎగరవేయడం కేవలం కార్యక్రమం కాదు. దేశం పట్ల గౌరవం, బాధ్యతను చాటే జాతీయ కర్తవ్యమన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలను భాగస్వాములను చేయాలని కోరారు. జాతీయ ఐక్యత, సమైక్యత, దేశభక్తి భావాలను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం తిరంగా యాత్రలు, ఇంటింటా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాల కార్యాచరణను వివరించి పార్టీ శ్రేణులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాద్ రావు, జన్నే మొగిలి, ఎరుకల గణపతి, కన్నం యుగదీశ్వర్, కన్వీనర్ దాసరి తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, తాటికొండ రవికిరణ్, పెండాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ఉజ్వల కనెక్షన్లు ఇవ్వాలి

### వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య



**వరంగల్ బ్యూరో, ఆగస్టు 06 (జనం సాక్షి)** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు అందుతున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. గత మూడేళ్లలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎన్ని ఉజ్వల కనెక్షన్లు ఇచ్చారు? పేద కుటుంబాలు గ్యాస్ సిలిండర్లను నిరంతరం వినియోగించేలా రీఫిల్ ధరలను అందుబాటులో ఉంచేందుకు కేంద్రం తీసుకున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు.ఈమేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ వరంగల్ పార్లమెంట్ పరిధిలో 2026 జూలై 1 నాటికి 1.22 లక్షల ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు వెల్లడించారు. 2023–24లో 2,928, 2024–25లో 84, 2025–26లో 2,835 కనెక్షన్లు మంజూరు చేసినట్లు కేంద్రం తెలిపింది. జిల్లాల వారీగా జనగామలో 1,825, హనుమకొండలో 1,359, వరంగల్‌లో 760, జయశంకర్ భూపాలపల్లిలో 1,903 కనెక్షన్లు గత మూడేళ్లలో విడుదలైనట్లు వివరించింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, పేద మహిళల జీవన నాణ్యతను మెరుగుపర్చేందుకు ఉజ్వల పథకం ఎంత కీలకమైనా, కనెక్షన్ ఇచ్చినంత మాత్రాన లక్ష్యం నెరవేరినట్లు కాదని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్‌ను క్రమం తప్పకుండా రీఫిల్ చేసుకునే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఇంకా అర్హులైన కుటుంబాలు మిగలకుండా ఉజ్వల కనెక్షన్లు ఇవ్వాలని, రీఫిల్ సబ్సిడీని కొనసాగించడంతో పాటు అవసరమైతే మరింత పెంచాలని కేంద్రాన్ని కోరారు.

# జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

### చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ




**చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ, చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ లు అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్లు అనిల్ కుమార్, షాదాబ్, టైపిస్టు రఘునాథ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు గొడిశాల వికాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కత్తెరపల్లి రాజు, షాహెద్ పాషా, మహేష్, మల్లికార్జున్, సుప్రజ, కృష్ణంరాజు, స్వరాజ్యం, సుమలత, రవి, సంతోష్, శ్రీదేవి, అనిల్ కుమార్, ప్రియాంక, చిత్తరంజన్, ప్రదీప్, నర్సింహా రాములు, జ్యోతి, భరత్, అనిత, శ్యాంప్రసాద్, కళ్యాణి, స్వప్న, కల్పన, ఉష, రాంబాబు, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# శాత్రాజ్ పల్లి లో ఉచిత వైద్య శిబిరం



**మల్హర్,ఆగస్టు06(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లోని శాత్రాజ్ పల్లిలో గురువారం రోజు వైద్యాధికారి వినయభాస్కర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 52 మంది పేషెంట్లకు వైద్య పరీక్ష నిర్వహించి మందులు ఇచ్చారు.వైద్య పరీక్షలైన బిపి, షుగర్,డెంగ్యూ, మలేరియా సంబంధిత టెస్టులు చేసి వారికి కావాల్సిన మందులు ఇవ్వడం జరిగింది.గ్రామంలో సీజనల్ వ్యాధి గురించి డాక్టర్ వినయ్ భాస్కర్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, గ్రామ సర్పంచ్ బండి స్వామి, తాడిచర్ల పంచాయతీ సెక్రటరీ మల్లికార్జున్ రెడ్డి,హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టిన వెంటనే ముర్రు పాలు ఇవ్వడమే తల్లి ఇచ్చే మొదటి కానుక



**టేకుమట్ల ఆగస్టు 06 జనంసాక్షి ;** టేకుమట్ల సెక్టార్ లోని రామకృష్ణాపూర్ వి 3 అంగన్వాడి సెంటర్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం సూపర్వైజర్ మాధవి మేడం ఆధ్వర్యంలో సర్పంచ్ నాంపల్లి వీరేశం ఉపసర్పంచ్ కస్తూరు స్వరూప. హెచ్ఎం శ్రీనివాస్ . కార్యదర్శి శ్రీకాంత్ వార్డ్ మెంబర్ కుమ్మరి రవి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలి వాటిని ముర్రుపాలు అంటారు ఇవిఎలాంటి జబ్బులు రాకుండా జీవితాంతం కాపాడుతుంది తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ ఉంటుంది. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి .ఇతర పానీయాలు ఇవ్వకూడదు. అలాగే ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారము మొదలు పెట్టాలి. పిల్లలకు కచ్చితంగా రెండు సంవత్సరాల వరకు పాలు తల్లిపాలు కొనసాగిస్తూ ఉండాలి. వీలైనన్ని ఎక్కువ రోజులు కూడా ఇవ్వవచ్చు డబ్బా పాలు ఇవ్వకూడదు డబ్బా పాలు తాగడం వల్ల పిల్లల జీర్ణ వ్యవస్థ దెబ్బతింటుంది త్వరగా వాంతులువిరేచనాలు అవుతాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పూర్ణిమ రజిత ,హేమ ఆశ వర్కర్లు పావని ,సునీత ఆయాలు తల్లులు ,గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద మరమ్మతులు

### టోల్ ప్లాజా వద్ద ఏర్పడ్డ ప్రమాదకర గుంటలు

**కాటారం ఆగస్టు 6( జనం సాక్షి):** ఉత్తర తెలంగాణ భూపాలపల్లి జిల్లా



ప్రాంతమైన మేడిపల్లి వద్ద టోల్ ప్లాజా వలన ఈ ప్రాంత వాసులు అనేక ఇబ్బంది పడుతున్నారు. టోల్ వసూల్ కాదు ప్రజల తోలు తీస్తున్నారని మేడిపల్లి ప్రాంతవాసులు ఆవేదన చెందుతున్నారు . ఎన్నోసార్లు టోల్ ప్లాజా వద్ద గ్రామస్తులు ధర్నాలు చేసిన ఏ మాత్రం పట్టించుకోకుండా వాళ్ల పని వాళు చేస్తున్నారని ఆరోపించారు. ఆ గుంతలను చూసి ఆ గ్రామస్తులు ఇబ్బందులు తట్టుకోలేక చివరికి కాటారం ఎస్సై శ్రీనివాస్ కు సమాచారం అందించారు.జాతీయ రహదారి సీఎం--353(ఐ) పై టోల్ ప్లాజా సమీపంలో ఏర్పడిన రోడ్డు గుంతలు, రహదారి దెబ్బతినడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, టోల్ ప్లాజా అధికారులు తగిన చర్యలు చేపట్టకపోవడంతో ఈ విషయాన్ని అప్పాల భూమేష్ కాటారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారి దృష్టికి తీసుకెళ్లారు. విషయాన్ని వెంటనే స్పందించిన ఎస్ఐ గారు టోల్ ప్లాజా అధికారులతో మాట్లాడి, ప్రమాదకరంగా ఉన్న రహదారి భాగంలో తక్షణమే మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ప్రమాదాల ముప్పు కొంతవరకు తగ్గి, వాహనదారులకు ఉపశమనం లభించింది.ఈ సందర్భంగా మేడిపల్లి గ్రామ ప్రజలు, వాహనదారులు సమస్యను వెంటనే పరిష్కరించేలా స్పందించిన కాటారం ఎస్ఐ కు కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లిపాలు బిడ్డలకు అమృతంతో సమానం



**చెన్నారావుపేట, ఆగస్టు 6( జనం సాక్షి):** తల్లిపాలు బిడ్డలకు అమృతంతో సమానమని బోడ మాణిక్యం తండా గ్రామ సర్పంచ్ భూక్య ఉమ మోహన్ నాయక్, రాములు తండా అంగన్వాడీ టీచర్ మంచోజు మంజులలు అన్నారు. గురువారం బోడమాణిక్యం తండా, నౌశ్య తండ, రాములు తండ అంగన్వాడి కేంద్రాలలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు, తల్లులకు, చిన్నారులకు, అవగాహన కల్పించారు. పుట్టిన గంటలోపే చిన్నారులకు ముర్రుపాలు తాగించాలని ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాణి, స్వరూప రాణి, సవిదేవి, ఆయాలు, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు, పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు నాణ్యమైన విద్యా బోధనను అందించాలి

### చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ తేజావత్ బాలాజీ



చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి): విద్యార్థినిలకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ తేజావత్ బాలాజీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో ఆయన స్వయంగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనంను వడ్డించాలన్నారు.అలాగే ఉపాధ్యాయినీలు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అంతేకాక పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీలు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిని మానుపాటి పాపమ్మ, ఉపాధ్యాయినీలు తేజస్విని, షాహిన, రాజ్యలక్ష్మి, యశోద, స్వప్న, రజిని, రజిత, సుజాత, అనిత, కమల, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# పీఈటీ నాగేందర్ సమయస్ఫూర్తి భేష్

- ప్రతి ఒక్కరు సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలి
- మండల విద్యాధికారి పొదెం మేనక



మంగపేట, ఆగస్టు 06 (జనంసాక్షి) మంగపేట మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు (పిఈటీ) నాగేందర్ చూపిన సమయస్ఫూర్తితో అదే పాఠశాలలో పదో తరగతి విద్యార్థి నాగచైతన్య ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. సోమవారం పాఠశాల తరగతి గదిలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురై విద్యార్థి కుప్పకూలిపోగా అప్రమత్తమైన పీఈటీ నాగేందర్ వెంటనే సీపీఆర్ అందజేశారు. తోటి ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థిని వెంటనే ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థి క్షేమంగా ఉన్నాడు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖాధికారి పొదెం మేనక ఉపాధ్యాయుడి సేవను అభినందిస్తూ.. అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే సీపీఆర్ నైపుణ్యాలపై ప్రతి ఒక్కరూ తప్పక అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రాణాపాయం స్థితి నుండి కోలుకున్న విద్యార్థి నాగ చైతన్య పిఈటి ఉపాధ్యాయుడు నాగేందర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేలకూలిన చెట్లను డిపోకు తరలింపు



మంగపేట ఆగస్టు 06(జనంసాక్షి) ఇటీవల భారీ గాలులతో మండలంలోని కోమటిపల్లి అటవీ సమీపంలో కూలిన చెట్లను గురువారం జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు చెట్లను ఏటూరు నాగారం డిపోకు తరలించడం జరుగుతుంది అని ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ లాయక్ హుస్సేన్ తెలిపారు. ఈ చెట్లలో నల్లమద్ది, బట్టగానం, పెద్దేగి, బండారు, టేకు వంటి చెట్లు ఉన్నట్లు వాటిని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అప్సరునిసా, సుజాత, సెక్షన్ ఆఫీసర్లు రషీద్, హనుమ, బీట్ ఆఫీసర్లు శ్రీకాంత్, పుణ్యలత, రవీన్, జ్యోతి, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# హర్యానాయక్ తండాలో బాలామృతం పంపిణీ



చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి ): మండలంలోని అక్కల్ చెడ గ్రామంలోని హర్యానాయక్ తండా అంగన్వాడి కేంద్రంలో తల్లులు, గర్భిణీలు, చిన్నారులకు బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులు, గర్భిణీలు, చిన్నారులకు అవగాహన కల్పించారు. పుట్టిన చిన్నారులకు వెంటనే ముర్రుపాలు తాగించాలని సూచించారు. అనంతరం బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. బాలామృతం చాలా పౌష్టికరమైన ఆహా రమని ప్రతి ఒక్కరూ తమ చిన్నారులకు బాలామృతాన్ని తప్పకుండా తినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కూనమల్ల స్వరూప, ఆయా బాదావత్ ఆగమ్మ, ఆశా కార్యకర్త చీనమ్మ, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు, పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్దికి ఘన నివాళులు



చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి ): నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి పాపయ్యపేట గ్రామానికి చెందిన మహిళలు ఘనంగా నివాళు లర్పించారు. గురువారం ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట గ్రామ మహిళలు బుర్ర నర్సమ్మ, గోపగాని లక్ష్మీ, మేడి, ఉపేంద్ర, శేషమ్మ, బుడిగె యాదమ్మ, బుడిగె సారమ్మ, పల్లె వసంత, రామగోని ఉమా, బుర్ర అరుణ, మేడి రజిత , లింగాల స్వరూప, బుర్ర అనిత, జాటోతు సునీత, భూక్య సాలమ్మ, కోటగిరి ధనమ్మ, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మొర్రి కట్టయ్య, మొగిలి కేశవ రెడ్డి, అల్లంనేని వాసు, తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



రామకృష్ణాపూర్, ఆగస్టు 06(జనంసాక్షి): తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ డా.గొడిసెల సంధ్యారాణి-రాజారమేష్, కమిషనర్ మురళీకృష్ణ అన్నారు. జయశంకర్ 92వ జయంతి వేడుకలు మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను రాష్ట్ర నలుమూలల చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధనలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వీనంక శ్రీనివాస్, కృపానందం, శశి కుమార్, కూతురు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, బీమ మల్లేష్, మద్దెల శంకర్, అర్శె సంధ్యారాణి,జబ్బర స్వర్ణలత, రంగ లక్ష్మి,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

### గండి రామన్న దత్త సాయి

# ఆలయ నూతన కమిటీకి ఘన సన్మానం



నిర్మల్ టౌన్ , ఆగస్టు06.(జనంసాక్షి) నూతనంగా నియమితులైన గండి రామన్న దత్త సాయి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టే శేఖర్, ధర్మకర్త ఆకుల నర్సయ్యలను గురువారం స్థానిక ఆలయంలో శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నూతన కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భక్తులు చిట్యాల చిన్నయ్య, గుమ్ముల అశోక్, దాంజేవార్ శ్రీనివాస్, లక్కాకుల నరహరి, గోవర్ధన్, భూషణ్, నారాయణ, కటారి బాలరాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

### పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు



కాటారం ఆగస్టు 6 (జనం సాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రేగులగూడెం అంగన్వాడి కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకత, బిడ్డ పుట్టిన వెంటనే కొలెస్ట్రామ్ ఉండే ముర్రుపాలను తాగించాలని సర్పంచ్ పాగె ఆమని సురేష్, ఉప సర్పంచ్ పొలారపు వెంకటస్వామి, వార్డు సభ్యురాలు కామిడీ మేఘన, అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ, ప్రమీల, దివ్య, రోజా అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు అమృతంతో సమానమని వెల్లడించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అన్నపూర్ణ,ప్రమీల,దివ్య, రోజా, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఏటీడీవో సుచితన్ రెడ్డి



**సిరికొండ ఆగస్టు 06 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏటీడీవో సుచితన్ రెడ్డి అన్నారు. గురువారం సిరికొండ మండలం రాయిగూడ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా సందర్శించిన ఆయన విద్యా బోధన, హాజరు, పాఠశాల నిర్వహణను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి చదువుల పురోగతి, పరీక్షల సన్నద్ధత, భవిష్యత్ లక్ష్యాలపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు నిరంతరం మార్గనిర్దేశం చేయాలన్నారు. క్రమబద్ధమైన ప్రణాళికతో బోధన కొనసాగిస్తే ఆశించిన ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయప్రకాశ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

### అందజేసిన కౌన్సిలర్ కృష్ణవేణి



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 04 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో ఇటీవల రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి బోసు ఐలయ్య మృతి చెందడం జరిగింది. 14 వ వార్డు కౌన్సిలర్ పెసరు కృష్ణవేణి సారయ్య గురువారం మృతుడు బోసు ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుం బానికి ఆర్థిక సాయంగా 50 కిలోల బియ్యం అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు గట్టు సురేందర్, కొంగరి రమేష్, ఏలియా, రవితేజ, శేఖర్, స్వామి, బాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలు



**గోవిందరావుపేట06 ఆగస్ట్ ( జనం సాక్షి)** తెలంగాణ మార్గదర్శి, జాతిపిత ప్రొ. జయశంకర్ జయంతిని ఉద్యమకారులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా జిల్లా అధ్యక్షురాలు యాస పూలమ్మ.మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా ప్రజల ఆత్మగౌరవం కోసం తపించి తన జీవితాన్నే తెలంగాణ రాష్ట్రము కోసం వెచ్చించిన గొప్ప ఆదర్శమూర్తి అని కొనియాడారు.ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ఉద్యమకారులను గౌరవించాలని పూలమ్మ. కోరారు.ఆయన స్వప్నం నెరవేరేవరకు సార్ లేకపోవడం దురదృష్టకరమని అప్పటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.సార్ ఆశయాలు ఉద్యమకారులుగా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాస కళావతి, సామ సమ్మక్కయానాల ఉపేంద్ర, సామ సరోజన. తదితరులు పాల్గొన్నారు..

## కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనపై సిపిఐ పోరు

### బందు మహేందర్ మండల కార్యదర్శి



**తొర్రూరు, ఆగస్టు 6 (జనం సాక్షి):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా 6 నుండి14 వరకు సిపిఐ చేసే ప్రచార జాత 10,11 తొర్రూర్ మండల కేంద్రంలో జరిగే ప్రజా చైతన్య ప్రచార పాదయాత్ర ప్రారంభం కానున్నది తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్ పిలుపునిచ్చారు. తొర్రూరు మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో పేరాబోయిన కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన తొర్రూరు మండల ముఖ్య నాయకుల సమావేశంలో బంధు మహేందర్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా బిజెపి పాలనలో దేశం మన పెన్నడూ లేని విధంగా నిరుద్యోగిత పెరిగిందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నింటి సామాన్యుడికి పెను భారమైందని, మోదీ కార్పొరేట్ అనుకూల విధానాల వలన దేశ సంపద కేవలం గుప్పెడు మంది చేతిలో కేంద్రీకృతమై, చదిక శాతం ప్రజల దగ్గర కేవలం కొద్ది సంపద మాత్రమే ఉండడంతో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగిపోయి ఆకలి, దారిద్రం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రూపాయి విలువ పతనం కావడశీ, విదేశి మార్గ ద్రవ్య నిల్వలు పడిపోతున్న ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతున్నామని గొప్పలు చెప్పుకోవడం మోడీకి ఆనవాయితీగా మారిందని విమర్శించారు . లక్షలాది మంది రైతులు సుదీర్ఘ పోరాటాలు చేసిన కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పించాలని డిమాండ్ పరిష్కారం కాలేదని, పేదలకు విద్యా, వైద్యం అందని ద్రాక్షగా మారిందని, సంఘటిత రంగ కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు పోరాటాలు, నిరసనలు, ఆందోళనలతోనే నియంతత్వ విధానాల అవలంబిస్తున్నా మోదీ ప్రభుత్వ మెడలు వంచడానికి ఈనెల 6 నుండి 14 వరకు జరిగే దేశవ్యాప్త ప్రచార జాతాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో సిపిఐ తొర్రూరు మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు బూరుగు యాదగిరి, మందపురి శ్యాంసుందర్, వల్లపు వెంకన్న, అజ్మీర వీరన్న, పసుల యాకయ్య, కోటగిరి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సారును మరిచారు



ఆత్మకూర్, ఆగస్టు 6 (జనం సాక్షి): ఆత్మకూరు మండల హెడ్ క్వార్టర్‌లో ఉన్నటువంటి తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకం సార్ జయంతి కార్యక్రమానికి ఎవరు పట్టించుకోకపోవడంతో విగ్రహానికి అవమానం జరిగింది. గురువారం రోజు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి ఉదయం నుండి సాయంత్రం వరకు కూడా విగ్రహం వైపు ఏ పార్టీ నేతలు కూడా అటువైపు చూడకపోవడం ఎంతో దుర్మార్గమని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుటలో కీలక పాత్ర పోషించిన జయశంకర్ సార్ ను ఆత్మకూరు మండల కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ నాయకులు కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవడం అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఎవరు కూడా పట్టించుకోలేదని మండల ప్రజలు రాజకీయ నాయకులపై మండిపడుతున్నారు. ఏది ఏమైనా రాజకీయ నాయకులకు వాళ్ల పార్టీ నాయకులకే జయంతులు వర్ధంతిలు నిర్వహిస్తున్నారని తెలంగాణ కోసం ఎంతో కృషి చేసిన జయశంకర్ సార్‌ను పట్టించుకోవడం ఎంత దారుణమని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. అంటే ఆత్మకూరు మండల రాజకీయ పార్టీ నాయకులకు వాళ్ళ జాతీయ రాష్ట్ర నాయకుల వర్ధంతిలో జయంతులే ముఖ్యమే కానీ రాష్ట్రం కోసం పోరాడిన ప్రొఫెసర్‌ను మర్చిపోవడం ఎంతో బాధాకరమని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## తుడుం దెబ్బ జెండా ఆవిష్కరణ



**(జనం సాక్షి) 06 ఆగస్ట్ -గోవిందరావుపేట** మండలం కర్లపల్లి గ్రామపంచాయతీలో తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. జెండా ఆవిష్కరణ గ్రామ పెద్దలు ఇక అప్పయ్య.దల్వాయి ఎట్టి సమ్మయ్య లు ఆవిష్కరించడం జరిగింది. గిరిజన హక్కులు తదితరంశాలపై నిరంతర పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని నేతల సూచించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం సురేష్ ఉపాధ్యక్షులు ఇక జగ్గారావు పెండకట్ల బాలరాజు గ్రామ పెద్దలు ఉద్యోగ సంఘాల నాయకులు మహిళలు యువకులు మండల నాయకులు చింత వెంకట్ ఇక రాంబాబు ఇక నేతాజీ చెరుకుల జితేందర్ నాలి రంజిత్ పెండకట్ల సంతోష్ మాజీ సర్పంచులు మహిళలు యువకులు పాల్గొనడం జరిగింది

## జయంతి వేడుక



**మహా ముత్తారం ఆగస్టు 6 (జనం సాక్షి)** ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుక జరిపారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుక సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ప్రకాష్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ ఎండి ఫక్రుద్దీన్, కంప్యూటర్ ఆపరేటర్ రవిశంకర్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### రాజారమేష్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన
# అనుచిత వాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 06(జనంసాక్షి):** నిత్యం ప్రజా సేవలో ఉంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ పై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంచిర్యాల జిల్లా ఛైర్మెన్ పైడిమల్ల నర్సింగ్ చేసిన అనుచిత వాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగం నాయకులు తీవ్రస్థాయిలో ఖండించారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థి యువజన విభాగం నాయకులు బడికల శ్రావణ్, గాజుల చంద్రకిరణ్ మాట్లాడారు. క్యాతనపల్లిలో దళిత మహిళా చైర్మన్‌పై దుర్భాషలాడిన కమిషనర్ మురళీకృష్ణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన రాజారమేష్ పై కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిన మాట్లాడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. పైడిమల్ల నర్సింగ్ యొక్క నీచపు జీవిత చరిత్ర ఏంటో ప్రజలకు తెలుసని, నిత్యం పోలీస్ స్టేషన్‌లో ఎందుకు సంతకాలు చేస్తున్నావో ప్రజలకు చెప్పగలవా అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడు లేని విధంగా చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన బాల్క సుమన్ గురించి కనీసం మాట్లాడే అర్హత నీకు ఉందా అని ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి నిరుద్యోగ యువతి యువకులకు ఇచ్చిన హామీని నెరవేర్చారా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు కృషి చేస్తారన్నారు. ఈ సమావేశంలో నాయకులు జిలకర మహేష్, కిరణ్ కుమార్, మహేష్, శ్రీకాం,త్ శివ, క్రాంతి, మణి కుమార్, సాయి దేవి, స్వరూప పాల్గొన్నారు.

# గ్రామాల్లో న్యాయ అవగాహనా సదస్సులు
### మొబైల్ వ్యాన్‌తో ప్రచారం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా గొల్లబుద్దారం, చికెన్ పల్లి, రాంపూర్, కమలాపురం గ్రామాల్లో న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం కోసం సంస్థను సంప్రదించాలన్నారు. గిరిజన హక్కుల పరిరక్షణ స్కీం గురించి వివరించారు. డిప్యూటీ చీఫ్ కే. అక్షయ, సూపరింటెండెంట్ రఘురామ్ మాట్లాడుతూ కేసుల్లో రాజీ మార్గం, జాతీయ లోక్ అదాలత్ వినియోగించుకోవాలని సూచించారు. నల్సా టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుంకరి కిరణ్, సభావత్ వెంకట్రామ్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుడు వార్తలతో పరువు నష్టం.. అవసరమైతే పరువునష్టం దావా వేస్తా

- వాస్తవాలు తెలుసుకోకుండా కథనాలు ప్రచురించొద్దని మీడియాకు విజ్ఞప్తి
- ఇప్పటికే పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు ఉన్నాయని వెల్లడి
- వార్తలు రాస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం:-వేలేరు తహసీల్దార్ కోమి



**వేలేరు ఆగస్టు 6: (జనం సాక్షి)** తనపై ప్రచురితమైన వార్తలు పూర్తిగా అవాస్తవమని, వాస్తవాలను నిర్ధారించకుండా కథనాలు ప్రచురించడం వల్ల తన పరువు ప్రతిష్ఠలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని వేలేరు తహసీల్దార్ కోమి ఆవేదన వ్యక్తం చేశారు.అవసరమైతే పరువునష్టం దావా కూడా వేస్తానని హెచ్చరించారు.గురువారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఒక వ్యక్తి చేసిన ఆరోపణలను ఏకపక్షంగా ప్రచురించడం సరికాదన్నారు. సంబంధిత అధికారులను సంప్రదించి వివరణ తీసుకున్న తర్వాతే వార్తలు ప్రచురించాలని హితవు పలికారు... ప్రజలు మీడియాలో వచ్చిన వార్తలను నిజమని నమ్మే అవకాశం ఉండటంతో ఇలాంటి కథనాలు తమ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని అన్నారు.తమ మండలంలో ప్రభుత్వ పనులు వేగంగా, పారదర్శకంగా జరుగుతున్నాయని చెప్పారు. కృష్ణవేణి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు విషయానికొస్తే, ఆమె మొదట పోలీసు స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేయించారని, అనంతరం కిడ్నాప్ కేసు కూడా నమోదైందని తెలిపారు. తర్వాత ఏసీపీ, పోలీసు కమిషనర్‌ను కలిసి, చివరికి అదనపు కలెక్టర్‌కు రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని వినతిపత్రం సమర్పించారని వివరించారు.ఈ వ్యవహారం న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉందని, అలాంటి సందర్భంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అధికారులు తీసుకున్న చర్యలను తప్పుగా చిత్రీకరించడం సమంజసం కాదన్నారు. తాము ఎప్పుడూ నిజమైన పట్టాదారు పనులను నిలిపివేయలేదని స్పష్టం చేశారు.ప్రస్తుతం రెవెన్యూ శాఖపై భారీ పనిభారం ఉందని తహసీల్దార్ తెలిపారు. ఎస్.ఐ.ఆర్, భూ-భారతి, సాదా బైనామా దరఖాస్తులు, కొత్త రీ-సర్వే వంటి కార్యక్రమాలతో అధికారులు నిరంతరం బిజీగా పనిచేస్తున్నారని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇలాంటి వార్తలు ప్రచురించడం వల్ల అధికారులు మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదే అంశంపై మరో మీడియా సంస్థ వచ్చి వివరణ తీసుకెళ్లిందని, నెల రోజుల తర్వాత ఇప్పుడు మళ్లీ ఈ వార్తను ప్రచురించడం వెనుక ఉద్దేశం ఏమిటో...? అర్థం కావడం లేదన్నారు. ఈ అంశంపై సరైన వివరణ ఇవ్వకపోతే పరువు నష్టం కేసు దాఖలు చేయక తప్పదని హెచ్చరించారు. ఏ మండలానికి సంబంధించిన వార్త అయినా సంబంధిత అధికారుల వివరణ తీసుకుని, వాస్తవాలను పూర్తిగా ధృవీకరించిన తర్వాతే ప్రచురించాలని మీడియా సంస్థలకు తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు. ఒకసారి ప్రతిష్ఠ దెబ్బతింటే దాన్ని తిరిగి సంపాదించడం చాలా కష్టమని ఆమె వ్యాఖ్యానించారు.

# సింగరేణిలో జయశంకర్ జయంతి వేడుకలు
### జిఎం రాజేశ్వర్ రెడ్డి నివాళులు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం సింగరేణి భూపాలపల్లి ఏరియాలో వేడుకలు నిర్వహించారు. జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తన ఆఫీస్ ఆవరణలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమాల్లో జయశంకర్ కీలక పాత్ర పోషించారని, ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేశారని జిఎం కొనియాడారు. భూపాలపల్లి జిల్లాకు ఆయన పేరు పెట్టడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు జ్యోతి, రవికుమార్, డిజిఎం రాజేశ్వర్, ఏరియా అధికారులు, యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శనం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**మావల ఆగస్ట్ 07( జనం సాక్షి):** తెలంగాణ భావజాల వ్యాప్తికర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి ఆశయాలను కొనసాగించాలి అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపును ఇచ్చారు. ఆయన జయంతి వేడుకల సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జయశంకర్ చిత్రపటానికి కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల వారు పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి జయశంకర్ దిశానిర్దేశం చేశారని కొనియాడారు. స్వరాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేస్తూ ప్రజలను, విద్యార్థులను చైతన్యపరిచారన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అధికారులందరూ ఆయన స్ఫూర్తితో ప్రజా సంక్షేమం, జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయడమే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, డిఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ, జిల్లా బీసీ సంక్షేమాధికారి డి. సోనియా, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### పెద్ది సుదర్శన్‌రెడ్డికి
# పంచాయతీ కార్యదర్శుల నివాళి



**నల్లబెల్లి, ఆగస్టు 06(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నల్లబెల్లి మండల పంచాయతీ కార్యదర్శులు ఆయన స్వగృహంలో పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్, విష్ణు, రహీం, శ్రీకాంత్, అనిల్, సంతోష్, శ్రీనివాస్, రమేష్, మౌనిక, శ్రావణి, అరవింద్, దిలీప్, వేణుమాధవ్, బాలు, ముస్తఫా, పృద్వి, మహేందర్, లక్ష్మీ పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ సోల్జర్స్ టీమ్‌ను
# ప్రకటించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**తొర్రూరు ఆగస్టు 06(జనం సాక్షి):** తొర్రూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లిటిల్ ఫ్లవర్ సోల్జర్స్ టీమ్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యతలను అలవర్చుకుని భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల యాజమాన్యం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు అభినందిస్తూ, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, పట్టణ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## లక్నవరం చెరువు నీరును వెంటనే విడుదల చేయాలి



**గోవిందరావుపేట06 (జనం సాక్షి) :** గోవిందరావుపేట మండల కేంద్రంలో గురువారం నాడు మండలంలోని లక్నవరం ఆయకట్టు రైతులు మండల తాసిల్దార్ సృజన్ కుమార్ కి లక్నవరం చెరువు నీరు వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి,గొల్లాల నర్సిరెడ్డి మాట్లాడుతూ లక్నవరం ఆయకట్టు కింద దాదాపు 60 శాతం నాట్లు పూర్తయ్యాయని మిగతా నాట్లకు వెంటనే నీరు విడుదల చేయాలని రైతులందరూ దమ్ము చేసుకుని నాటు వేయడానికి సిద్ధంగా దుక్కులను తయారు చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రస్తుతం లక్నవరం చెరువులో 22 ఫీట్లు నీరు చేరిందని ఇంకో మూడు ఫీట్లు నీరు వస్తే ఈ ఖరీఫ్ సీజనుకు నీరు సరిపోతుందని, ఒకవేళ భవిష్యత్తులో వర్షాలు పడకపోయినా జరిగిన నష్టానికి రైతులే పూర్తి బాధ్యత వహిస్తామని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాము కావున వెంటనే నీరు విడుదల చేసి రైతుల ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు వాసం స్వామి, గుండు రామస్వామి చింతల లింగారెడ్డి, సోమ మల్లారెడ్డి. కాప కోటేశ్వరరావు, గుండు లెనిన్, బిక్షం .తదితర రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సార్ జయంతి



**బచ్చన్నపేట ఆగస్టు 6 ( జనం సాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి బచ్చన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం శాంతియుతంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. సారు ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి. ప్రతాప్ రెడ్డి.బొమ్మెన ఆంజనేయులు. సిద్దిరాంరెడ్డి.జిల్లాల మహేందర్ రెడ్డి. ఎండి అజీమ్. పందిపెల్లి రాజిరెడ్డి. ఉప సర్పంచ్ బై రజిత వెంకటేష్. గర్నపెల్లి అంజయ్య. దేవరకొండ మల్లేష్. ముద్దసాని నవ్య అనిల్.గంధమాల మా దేవి మహేష్ . శివరాత్రి కిష్టయ్య. అల్వాల ఎల్లయ్య. కర్రె నర్సయ్య. మల్లయ్య. గోపి. మున్నా. గంధమాల కిష్టయ్య.కైసర్. మహేందర్ ఉన్నారు.

# అర్ధాంతంగా ముగిసిన పెసా గ్రామసభ



**మంగపేట ఆగస్టు 06 (జనంసాక్షి)** మండల కేంద్రంలో గోదావరి ఒడ్డున కరకట్ట నిర్మాణం అనుమతుల కోసం మంగపేట రైతు వేదికలో గురువారం నిర్వహించిన పేసా గ్రామసభను గిరిజనులు వాకౌట్ చేయడంతో పేసా గ్రామ సభ అర్ధాంతంగా ముగిసింది. మంగపేట గ్రామ పంచాయతీ పరిధిలో గోదావరి ఒడ్డున కరకట్ట నిర్మాణ అనుమతుల విషయంలో పెసా గ్రామ సభ తీర్మానం కోసం ములుగు ఆర్డీఓ కృష్ణవేణి ఆదేశాల మేరకు మంగపేట తహశీల్దార్ తోట రవీందర్ ఆధ్వర్యంలో గత మంగళవారం రైతు వేదికలో నిర్వహించిన పెసా గ్రామ సభ వాయిదా పడగా తిరిగి గురువారం పెసా గ్రామ సభ నిర్వహించారు. ఈ పెసా గ్రామ సభకు ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంగపేట గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 349 మంది గిరిజన ఓటర్లు ఉండగా గురువారం నిర్వహించిన పెసా గ్రామ సభకు కేవలం 36 మంది మాత్రమే హాజరయినట్లు అధికారులు తెలిపారు. గ్రామ సభకు హాజరయిన 36 మంది గిరిజన ఓటర్లు కూడా కేవలం గ్రామ సభకు హాజరయినట్లు సంతకాలు చేసి అనంతరం కనీసం తీర్మానం కూడా వినకుండానే గ్రామ సభ నుండి మధ్యలోనే వెళ్ళిపోయారు. దీంతో కరకట్ట నిర్మాణ అంశంపై నిర్వహించిన పెసా గ్రామ సభ అర్ధంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తోట రవీందర్, ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, మంగపేట ఎంపీడీఓ బి.బద్రు నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్, మంగపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.సురేష్, ఇరిగేషన్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఆదివాసి సంఘాలు



**జైనూర్, ఆగస్టు06(జనం సాక్షి)** జరుపుకోనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అత్యంత ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. గోండ్వానా పంచాయతీ రాయిసెంటర్ మరియు ఆదివాసి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ మహోత్సవాన్ని ఆదివాసి ఐక్యతకు, సంస్కృతి పరిరక్షణకు ప్రతీకగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉమ్మడి జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాల ప్రజలు, యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, ఆదివాసి సంఘాల నాయకులు, ఉద్యోగులు, మేధావులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని శాంతియుతంగా, క్రమశిక్షణతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే సాంప్రదాయ వేషధారణలు, డప్పు వాయిద్యాలు, గుస్సాడి నృత్యాలు, దిమ్సా నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ కళారూపాలతో ఈ వేడుకను వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, భాష, సంప్రదాయాలు, రాజ్యాంగబద్ధ హక్కులు, విద్య, ఉపాధి, భూహక్కులు, అటవీ హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆదివాసీల ఐక్యత, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు ఈ దినోత్సవం ఒక గొప్ప సందర్భమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యనిర్వహణ కమిటీ సభ్యులు మెస్రం మోతిరాం ,కనక యాదోరావ్, మెస్రం అంబాజీ రావ్, మడావి భీంరావ్ (దుబ్బగూడ సర్పంచ్), మెస్రం నాగోరావ్ (మాజీ సర్పంచ్), కుమ్ర శ్యాంరావ్ (మాజీ సర్పంచ్, జంగాం), ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మధురాజ్ మడావి, ఆదివాసి సంక్షేమ పరిషత్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సెడ్మాకి భగవంత్ రావ్, ఆదివాసి విద్యార్థి సంఘం సిర్పూర్ (యు) మండల అధ్యక్షులు అర్క యుగేందర్ తదితరులు పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రతి ఆదివాసి కుటుంబం తమ సొంత పండుగగా భావించి భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

### టిఎల్‌రవిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



**గోవిందరావుపేట. 06 ఆగస్ట్ -(జనం సాక్షి)** మండలంలో పలు పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యా పరిరక్షణ పాదయాత్ర నాలుగో రోజు మండల కేంద్రంలోని గర్ల్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ఎల్. రవి మాట్లాడుతూ, పాఠశాలలో ఇప్పటివరకు తెలుగు, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యమైన సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల బోధన సక్రమంగా జరగడం లేదని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని అన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న తెలుగు, ఇంగ్లీష్ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని (మిడ్ డే మీల్స్) పాదయాత్ర బృందం పరిశీలించింది. విద్యార్థులతో మాట్లాడి అందుతున్న భోజనం నాణ్యత, మెనూ అమలు, పరిశుభ్రత, తాగునీటి వసతి తదితర అంశాలపై వివరాలు తెలుసుకుంది. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన లియూటీఎఫ్ (యు టి ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించేలా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన నిధులు కేటాయించి అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ, జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు, జిల్లా కమిటీ సభ్యులు భాను ప్రకాష్, సందేశ్, రాహుల్, చరణ్, బిట్టు, డేవిడ్ , యాస్మిన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**తాండూర్, ఆగస్టు 06( జనం సాక్షి)** మంచిర్యాల్ జిల్లా: తాండూరు మండలం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న నిర్వహించనున్న కార్యక్రమాల కరపత్రాలను గురువారం రోజున ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, స్వయం ప్రతిపత్తి మరియు ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే రోజుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 9ను ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని తొమ్మిది తెగల ఆదివాసీలందరూ కుల, ప్రాంత, రాజకీయ భేదాలకు అతీతంగా ఒక్కటై ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, గూడెంలో ఆదివాసీ జెండాలు ఎగురవేసి, మండల కేంద్రంలో ర్యాలీలు, తీసి కిష్టంపేట్ లోని కుమరంభీం విగ్రహం వద్ద జెండా వేయడం జరుగుతుంది. ఆదివాసీల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, జల--జంగల్--జమీన్‌పై హక్కులు, సంస్కృతి, భాష, సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రతి ఆదివాసీ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలకు ఆదివాసీ సంఘాలు, యువత, విద్యార్థులు, మహిళలు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి మండిగ రవీందర్, ఉపాధ్యక్షులు గడ్డం మణికుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్సెంగ బాబురావు, కార్యదర్శి ఎలిగేటి రమేష్, మండల గౌరవ అధ్యక్షులు అల్లంకొండ భీమయ్య, అధ్యక్షులు యాపల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బుర్స ప్రవీణ్, ఉపాధ్యక్షులు గావుడే మల్లేష్, సర్పంచ్లు పోతరాజుల రాంబాబు, పర్వత్ రావు, మాజీ సర్పంచ్ చింతపూరి దుర్గాబాయి టెకం రాజేష్ ఊరేడి వెంకటేష్, రెబ్బెన అంజయ్య మరియు తొమ్మిది తెగల ఆదివాసీ సంఘ నాయకులు యువకులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కరపత్రాల ఆవిష్కరణ



**నెన్నెల, ఆగస్టు 6 (జనం సాక్షి)** ఆగస్టు 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నెన్నెల మండల తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ తుడుందెబ్బ మండల అధ్యక్షుడు మానేపల్లి శ్రీనివాస్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు కొద్దని మల్లేష్, తుడుందెబ్బ మహిళా మండల అధ్యక్షురాలు ఎరగటి లక్ష్మీ, మండల ఉపాధ్యక్షురాలు సంద్ర లక్ష్మీ, మండల ప్రచార కార్యదర్శి ఈగం లక్ష్మీ, బద్ధి వెంకమ్మ, విద్యార్థి సంఘం కోశాధికారి గోలిశెట్టి అజయ్, గోలిశెట్టి భీమేష్, శ్రీకాంత్, అశోక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆది వాసుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం

## మండల అధ్యక్షులు మాడావి సంతోష్



**కౌటాల ఆగస్టు జనం సాక్షి:** మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి-తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 6వ తేదీన తుడుం దెబ్బ జెండాను మండల అధ్యక్షుడు మాడావిసంతోష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ, ఆదిమ గిరిజన తెగల హక్కుల సాధన కోసం 1996లో ఏర్పడిన ఆదివాసి హక్కుల పోరాట సమితి -- తుడుం దెబ్బ నేటికీ ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం జి.ఓ. నెం. 3, పోడు భూముల సమస్యల పరిష్కారం, 1/70 భూముల బదిలీ నియంత్రణ చట్టం, ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం (2006) వంటి చట్టాలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసులపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమ భూ ఆక్రమణలు, హక్కుల ఉల్లంఘనలను అరికట్టి, రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేసి ఆదివాసులకు రక్షణ కల్పించాలని ముక్తకంఠంతో కోరారు. తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి సిడాం, సురేష్, ఆత్రం, సత్తయ్య, పరిచాకే, బండు, వీర్దండి గ్రామ తుడుం దెబ్బ అధ్యక్షుడు శ్రీ మడావి బాబురావు, తలాండి దిలీప్, ఆదివాసి నాయకులు, యువకులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దుగ్నపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**చెన్నూర్ ఆగస్టు 6 ( జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం దుగునపల్లిలో ఆగస్టు 1 నుండి 7 వరకు జరిగే ఈ వారోత్సవాలలో భాగంగా గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు గ్రామ సర్పంచ్ అంగన్‌వాడీ సూపర్వైజర్ పద్మ పర్యవేక్షణ లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూర్ ఐసీడీఎస్. మనో రమణ విచ్చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ పరిధిలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు మాట్లాడుతూ. తల్లిపాలు నవజాత శిశువులకు ప్రకృతి ప్రసాదించిన అమృతం లాంటివని పేర్కొన్నారు. పుట్టిన గంటలోపే బిడ్డకు అందించే ముర్రుపాలు శిశువుకు తొలి టీకాగా పనిచేసి. భవిష్యత్తులో పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మ, హేమలత, శ్యామల, దుగ్నపల్లి గ్రామ ప్రజలు గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## టేకుమట్ల మండల వ్యాప్తంగా

# ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు





**టేకుమట్ల ఆగస్టు 06 జనంసాక్షి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఎంపీడీవో వసంతరామ్ నిర్వహించారు అనంతరం చిత్రపటానికి ఎంపీడీవో వసంత రామ్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాలలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన తెలంగాణ రాష్ట్రం సాధన కోసం చేసిన త్యాగాలను స్మరించుకొని వారు మాట్లాడుతూ ఇలాంటి మహోన్నతమైన వ్యక్తుల ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని వారు తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు పోరాడిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని వారు కొనియాడారు జయశంకర్ ఆశయ సాధనకై ఎల్లప్పుడూ వారి ఆశయాలను కొనసాగిస్తామని వివిధ గ్రామాల సర్పంచులు రాజకీయ నాయకులు అధికారులు తెలియజేశారు రామకృష్ణాపూర్ వి గ్రామంలో ప్రైమరీ స్కూల్ ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా స్థానిక సర్పంచి నాంపెల్లి వీరేశం, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు విద్యార్థుల సమక్షంలో ఘనంగా వారికి జయంతి సందర్భంగా నివాళి అర్పించడం జరిగింది. జయశంకర్ సార్ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరు పొంది తెలంగాణ వనరులు మాకు ఉన్నాయి మా వనరులు మాకే కావాలి అంటూ గొప్ప సందేశం తో తెలంగాణ ఉద్యమానికి బాసటాగా నిలిచిన గొప్ప వక్తగా ప్రొఫెసర్గా విద్యావేత్తగా పేరు తెచ్చుకున్నారు ఈ సందర్భంగా నేటి విద్యార్థులు ఆయన లాగా పేరు తెచ్చుకునే విధంగా మరి భవిష్యత్తును విద్యతో మలుచుకోవాలని విద్యార్థుల సమక్షంలో ఆయన జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కన్నూరి స్వరూప సారయ్య, హెడ్మాస్టర్ శీను, అంగన్వాడి సూపర్వైజర్ మాధవి, అంగన్వాడి టీచర్ ఈర్ల పూర్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డ్ మెంబర్లు కుమ్మరి రవి, పాలకవర్గం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాలో జయశంకర్ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి



**చెన్నారావుపేట, ఆగస్టు 6 (జనం సాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ఉపాధ్యాయునీలు తేజస్విని, షాహిన, రజిత, రజిని, యశోద, అనిత, ఉమ, సుజాత, సరిత, సుమ, రజిత, మౌనిక, స్వప్న, పిఈటి కమల, విద్యార్థినిలు, పాల్గొన్నారు.

## కాల్ నాయక్ తండాలో తల్లిపాల వారోత్సవాలు



**చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి ):** కాల్ నాయక్ తండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. పుట్టిన చిన్నారులకు వెంటనే ముర్రుపాలు తాగించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు రాహుల్ వార్ కుందా, జ్యోతి, ఆయా సాంకి, ఆశా కార్యకర్త వనిత, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు



**తాండూర్, ఆగస్టు 06(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : తాండూర్ మండల్ ఎంపీడీవో కార్యాలయము లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ మరియు మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు సురం రవీందర్ రెడ్డి మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ తాండూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ షేక్ మోమినాలి మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పుట్ట శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ కటకాల మల్లేష్ పంచాయతీ సెక్రెటరీలు ఈవోలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్వీపర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

**కౌటాల ఆగస్టు 06జనం సాక్షి** మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో ఒక (01) స్వీపర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి గోడం నానాజీ తెలిపారు. ఆసక్తి గల మహిళ అభ్యర్థులు తేది 11-08-2026 లోపు దరఖాస్తులను సమర్పించవలసినదిగా తెలియజేయనైనది, అభ్యర్థులు మండల వాసి అయి, ఏడవ తరగతి ఉతీర్ణత కలిగి, వయస్సు 18 సం. నుండి 45 సం.రాల వారు అర్హులు అని తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ కృషి చిరస్మరణీయం




**కౌటాల ఆగస్టు 06 జనం సాక్షి** మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర్లె పార్వతి, ఉప సర్పంచ్ మోర్లె సమత--రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి తుడుపునూరి సాయి కృష్ణ, వార్డు సభ్యులు, యువ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి

### బస్సు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరణ చేసిన గీత కార్మికులు



**వెంకటాపూర్(రామప్ప)ఆగస్టు06(జనం సాక్షి):-** కల్లు గీత కార్మికుల న్యాయమైన సమస్య లు తక్షణమే పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేస్తూ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కల్లు గీత చైతన్య రణభేరి పోరు బస్సు యాత్ర పోస్టర్‌ను సోసైటీ అధ్యక్షులు గునిగంటి శోభన్ గౌడ్ అధ్యక్షతన తల్లాపాడు సెంటర్ లోని రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో గురువారంరోజున ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఈ కార్యక్రమంకు ముఖ్య అతిది గా హాజరైన కల్లు గీతకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ ఆగస్టు 2న ప్రారంభం అయిందని ఆగస్టు 16న ములుగు వస్తుందని అన్నారు. దీనికి వెంకటాపూర్ మండలంలోని అన్ని గ్రామాల గీత కార్మికులు హాజరై జయప్రదం చేయాలని గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు. పెండింగ్ లో ఉన్నా ఎక్స్ గ్రేషియాలు తక్షణమే విడుదల చేయాలనీ రద్దు చేసిన టాడి కార్పొరేషన్ చెక్కులు పునరుద్దరణ చేయాలనీ 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పింఛన్ మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రతి సోసైటీకి 10 ఎకరాలు భూమి చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం కొని ఇవ్వాలని అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు ఆగస్టు 16న ములుగు వచ్చే బస్సు యాత్ర కార్యక్రమంకు అధిక సంఖ్యలో హాజరు అయి విజయవంతం చేయాలనీ వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులి రమేష్ గౌడ్, సోసైటీ ఉపాధ్యక్షులు మునిగాల వెంకటేష్ గౌడ్, పోశాల వీరమల్లు గౌడ్, మండ బిక్షపతి గౌడ్. దొమ్మటి రాజ సమ్మయ్య గౌడ్, మునిగాల రాజు గౌడ్, మునిగాల శ్రీనివాస్ గౌడ్, పోశాల సదయ్య గౌడ్ తో 20 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి,ఆగస్టు 06(జనంసాక్షి).** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త అని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డిఆర్ఓ రవికుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుషిల్ వంశీ, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, సూపరిండెంట్లు మహేష్ బాబు మంజుల, శివకుమార్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**మల్హర్,ఆగస్టు 06(జనంసాక్షి)** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండల కేంద్రమైన తాడిచెర్ల లోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో అలాగే తాడిచర్ల, ఎడ్లపల్లి, కొయ్యూరు, పెద్దతూండ్ల, మల్లారం చిన్నతూండ్ల గ్రామాల్లో జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను, అందించిన స్ఫూర్తిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ, సర్పంచ్ బండి స్వామి, జంగిడి శ్రీనివాస్, బండారి నర్సింగం, గడ్డం క్రాంతి, మేకల రాజయ్య ఇంచార్జి ఎంపీవో మల్లికార్జున్ రెడ్డి, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు కామ బాబు, నిరంజన్ రావు, అజ్మత్ అలీ, శ్రీనివాస్, మేనం రాకేష్, శీను, ఇంగారపు శ్యామ్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల దరఖాస్తుల స్వీకరణ

**పాలకుర్తి, ఆగస్టు 06 (జనంసాక్షి)** తెలంగాణ ఓపెన్, టెన్త్. ఇంటర్‌ల (సార్వత్రిక విద్యా పీఠం) ప్రవేశాల కోసం అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాలకుర్తి పీఎంశ్రీ జెడ్పీఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, కోఆర్డినేటర్ తమ్మి మధు తెలిపారు. గురువారం పాఠశాలలో మీడియాతో మాట్లాడుతూ మధ్యలో చదువును నిలిపి వేసిన అభ్యర్థులు టెన్లో చేరేందుకు ఈ నెల 31 నాటికి 14 ఏళ్లు నిండాలని, అదే విధంగా ఇంటర్లో ప్రవేశానికి 15 ఏళ్లు నిండి ఉండాలని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి 10వ తరగతి, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 17 వరకు అడ్మిషన్ ఫీజుతో దరఖాస్తూ చేసుకోవాలని సూచించారు. అపరాధ రుసుముతో ఈ నెల 29 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఆధార్ కార్డు జిరాక్స్ దరఖాస్తూ చేయాలని వెల్లడించారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



**కాసిపేట ఆగస్టు 6 ( జనం సాక్షి )** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని మల్కేపల్లి సర్పంచ్ కోట్నాక రఘుపతి అన్నారు. గురువారం కాసిపేట మండలంలోని మల్కేపల్లి గ్రామం అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ తల్లి గర్భిణిగా ఉన్నప్పుడే తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగి ఉండాలని, తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమైన పోషకాలు ఉంటాయి అని అన్నారు. పిల్లలకు టీకాలు ఇప్పించాలని తద్వారా పిల్లలను వ్యాధులనుండి రక్షించవచ్చుని తెలిపారు. అనంతరం అన్న ప్రాసనభ్యాసం సూపర్వైజర్ రాధిక చేతుల మీదగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట్నాక రఘుపతి , వార్డ్ సభ్యులు, పాఠశాల హెచ్ఎం శ్రీహరి, ఏఎన్ఎం సుజాత ,గర్భిణీ స్త్రీలు ,తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్స్ రాజలక్ష్మి ,లలిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం డబ్బులు అడుగుతున్న కార్యదర్శి

## చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు వేడుకోలు



**చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి):** ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం పంచాయతీ కార్యదర్శి డబ్బులు అడుగుతుందని లింగాపురం గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారురాలు మైదం సరిత అనిల్‌లు ఆరోపించారు. ఇందిరమ్మ మొదటి విడతలో ఇల్లు మంజూరు అయిందని ఇందిరమ్మ ఇల్లు బెడ్ లెవెల్ పూర్తికాగా రూ. 1 లక్ష మంజూరయ్యాయని, ఇంటి గోడల నిర్మాణ పనులు పూర్తికాగా రూ. 1 లక్ష మంజూరయ్యాయని, స్లాబ్ లెవెల్ పూర్తికాగా రూ. 1 లక్ష 40 వేల బిల్లు రావలసి ఉండగా గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత ఇందిరమ్మ ఇల్లును ఫోటో క్యాప్చర్ చేసి పంపించాల్సి ఉందన్నారు. కాని పంచాయతీ కార్యదర్శి అనిత బిల్లు మంజూరు కోసం ఫోటో క్యాప్చర్ చేసి పంపడానికి రూ. 10 వేలు అడుగుతుందని ఆరోపించారు. అంతేకాక ఫోటో క్యాప్చర్ చేసి పంపడానికి ఎన్నిమార్లు వెళ్లి అడిగిన పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరు కోసం డబ్బులు అడుగుతున్న పంచాయతీ కార్యదర్శి అనితపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఫోటో క్యాప్చర్ చేసి ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరు అయ్యేవిధంగా చూడాలని కోరారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి అనితను ఫోన్లో వివరణ కోరగా బిల్లు మంజూరు కోసం నేను డబ్బులు అడగలేదని నాపై కావాలనే ఆరోపణ చేస్తున్నారని స్లాబ్ నిర్మాణం బుధవారమే పూర్తయిందని తెలిపారు. వెంటనే ఫోటో క్యాప్చర్ చేసి పంపిస్తానని పేర్కొన్నారు.

# పేద వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 06 ( జనం సాక్షి ) :** రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ రైతు, మహిళా, పేద వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మాజీ ఉప ముఖ్య మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతువేదికలో స్టేషన్ ఘనపూర్ మండలనికి సంబందించిన 38మంది కల్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ లబ్ధిదారులకు 38 లక్షల 04వేల408రూపాయల విలువగల చెక్కుల ను పంపిణి చేశారు. అదేవిధంగా తెలంగాణ సిద్ధాంతకర్త,ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంక ర్ సార్ జయంతి సందర్బంగా ఆయన చిత్ర పటా నికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అయన చేసిన ఉద్యమం చిరస్మరణీయమని అన్నారు. సమాజ అభివృద్ధికోసం విద్యా, సామజి క చైతన్యం, ఎంతో కీలకమని ఆయన చూపిన మార్గం ప్రతీ ఒక్కరూ ఆచరించదగిందని తెలిపా రు. జయశంకర్ ఆకాంక్షించిన తెలంగాణ, అభివృ ద్ధి చెందిన తెలంగాణ, సామజిక తెలంగాణ సిద్ధిం చే దిశగా అయన ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరు పని చేసినప్పుడే ఆ మహానుభావుని కి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుంద ని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు పెద్దన్న లో నిలుస్తున్నాడని అన్నారు. ఆగస్టు 15నుండి రాష్ట్రంలో కొత్త వితంతు పెన్షన్లు మంజూరు చేయ డం జరుగుతుందన్నారు. సీఎం నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మున్సి పల్ వైస్ చైర్పర్సన్ నీల రాజమ్మ గట్టయ్య, తిరు మలనాథ స్వామి దేవస్థానం చైర్మన్ నీల నరసిం హులు, తాహ సిల్దార్ స్వప్న,ఆర్ ఐ లు శ్రీకాంత్, సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలు కుంట్ల శిరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజ్, నాయకులు బెలిదే వెంకన్న, రాజేష్ నాయక్, గన్ను నరసింహులు బూర్ల శంకర్, రాపో లు శివ చరణ్ రెడ్డి, రాజేష్ నాయక్, హరినాథ్, పొన్న రవి, పెసరు సారయ్య, లక్ష్మి, పురమని రజాక్ యాదవ్,గట్టు రమేష్,సంపత్ రాజ్, నాగర బోయిన శ్రీరాములు,పోశాల కృష్ణమూర్తి, ఐలోని సుధాకర్,సింగపురం వెంకటయ్య,చింత ఎల్లయ్య, రాజు, వివిధ గ్రామాలసర్పంచులు, కౌన్సిలర్లు, వివిధశాఖల అధికారులు,పాఠశాల ఉపాధ్యాయు లు, విద్యార్థులు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**మహా ముత్తారం ఆగస్టు 6 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మాహాముత్తారం ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారము ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సాంబశివరావు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మరియు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా తెలంగాణ పితామహుడుగా జయశంకర్ సార్‌ను గౌరవిస్తారని తెలుపడం అన్నారు. ప్రతి సంవత్సరము ఆగస్టు ఆరున ఆయన జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పూర్వ వరంగల్ జిల్లాల్లో అక్కంపేట గ్రామంలో 1934 ఆగస్ట్ ఆరో తారీఖున ఆయన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించడం జరిగిందని తన జీవితాన్ని తెలంగాణ ప్రజలకు సంక్షేమానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అంకితశీ చేశారని తెలంగాణ సమాజంలోని ప్రజలను చైతన్యం చేస్తూ నిరంతరం కృషి చేశారని ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు నీళ్లు నిధులు నియామకాల విషయంలో వారి హక్కుల కోసము జీవితాంతం పోరాడిన మహనీయుడని ఉద్యోగం ద్వారా వచ్చిన ఆదాయాన్ని కూడా తెలంగాణ ఉద్యమంలో ప్రజలకు చైతన్యం కల్పించేందుకు వినియోగించిన గొప్ప వ్యక్తిని అన్నారు. ఆయన గొప్ప త్యాగద కొనియాడారు. పుట్టుక నిది చావు నిది బ్రతుకంతా తెలంగాణ కొరకు అని భావంతో జీవించిన మహోన్నత మేధావి ఆచార్య జయశంకర్ సార్ అని ఈ సందర్భంగా మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. అనిల్, శారద మరియు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీనగర్‌లో 5.30 లక్షలతో విద్యుత్ లైన్లకు మరమ్మత్తు



**గోవిందరావుపేట 06 ఆగస్ట్ : (జనం సాక్షి )**గోవిందరావుపేట మండలంలోని గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో దెబ్బతిన్న విద్యుత్ లైన్లను పునరుద్ధరించేందుకు 5 లక్షల 30 వేల రూపాయలతో గురువారం చేపట్టిన మరమ్మత్తు పనులను గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని పలు కాలనీల్లో పాత విద్యుత్ లైన్లు, స్తంభాలు శిథిలావస్థలో ఉండటంతో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. రైతులు,, గృహ వినియోగదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. పనుల్లో భాగంగా దెబ్బతిన్న వైర్ల మార్పు, కొత్త స్తంభాల ఏర్పాటు, చేస్తామని అధికారులు తెలిపారు. వచ్చే 3 రోజుల్లో పనులు పూర్తి చేసి గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్మదా విద్యుత్ శాఖ ఉద్యోగులు లైనింగ్ ఇన్స్పెక్టర్ , రామచందర్ లైన్మెన్ తిరుపతి ఉప సర్పంచ్ వల్లపు మహేష్ , వార్డు సభ్యులు మాలోతు శంకర్, తేజావత్, హుని, రామావత్ సంధ్యా బిక్షపతి, కూరాకుల సురేష్, గ్రామ పెద్దలు వివిధ అభివృద్ధి కమిటీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

# 5 గురు విద్యార్థులకు

# ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ




స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 06 ( జనం సాక్షి ) : మండలంలోని తాటికొండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న ఐదుగురు విద్యార్థులకు హోప్ ఫర్ లైఫ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ హిమజా రెడ్డి ఎన్‌ఎంఎంఎస్ స్టడీమెటీరియల్‌ను సంస్థప్రతినిధి పల్లె రాజిరెడ్డి ద్వారా అందజేశారు. పాఠశాల గత సంవత్సరం సాధించిన విజయాల పట్ల సంతృప్తి ని వ్యక్తం చేస్తూ మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మెటీరియ ల్ ను బహుకరించిన హిమజా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని ఎక్కువ స్కాలర్షిప్‌లు సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు రుద్ర, లింగమూర్తి, రంజిత్ కుమార్, శ్రీనివాస్, మురళి, అనసూయ, కృప, సలావుద్దీన్, సోమేశ్వరి, జగదీశ్వర్, రవి,సువర్ణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అన్నప్రాసన అక్షరాభ్యాసం: ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ



**చెన్నారావుపేట, ఆగస్టు 6 ( జనం సాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ చేపట్టారు. గురువారం చెన్నారావుపేట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల పారాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పుట్టిన చిన్నారులకు వెంటనే ముర్రుపాలు తాగించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్ గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ, హెల్త్ సూపర్వైజర్ సువార్త, ఉమెన్ హబ్ హర్షిత, వివో అధ్యక్షురాలు కవిత, సీఏ సుధ, ఏఎన్ఎం పుష్ప, అంగన్వాడీ టీచర్లు సరోజ, దేవమ్మ, మంజుల, విజయ, శౌరీలు, కమల, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎన్‌ఓఎఫ్‌లో అంతర్జాతీయ ర్యాంక్ సాధించిన సిద్ధార్థ విద్యార్థి




**చెన్నారావుపేట, ఆగస్టు 6( జనం సాక్షి):** మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ విద్యార్థి సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్(ఎస్ఓఎఫ్)లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించినట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి గురువారం తెలిపారు . పాఠశాలలో 2025-2026లో ఇంటర్నేషనల్ కంప్యూటర్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో పాఠశాలలో చదువుతున్న విద్యార్థి పి. శశాంక్ అంతర్జాతీయ స్థాయిలో 61 వ ర్యాంక్‌ను సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా విద్యార్థికి సర్టిఫికెట్‌తో పాటు రూ. 2500 చెక్కు అందించడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థిని ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీరమల్ల మాధవరెడ్డి. ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఎస్ ఓ ఎఫ్ కోఆర్డినేటర్ మేడి రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి పోర్టల్ మాడ్యూల్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి
- భూభారతి పోర్టల్ నిర్వహణపై జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 6 (జనం సాక్షి) :**భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ మాడ్యూల్స్ పై జూనియర్ అసిస్టెంట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాలులో భూభారతి పోర్టల్ ద్వారా మాడ్యూల్స్ కు సంబంధించిన అంశాలపై జిల్లాలోని 14 మండలాలకు చెందిన జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న జూనియర్ అసిస్టెంట్లను ఉద్దేశించి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ భూభారతికి సంబంధించిన అన్ని అంశాలపై జూనియర్ అసిస్టెంట్లు పూర్తి అవగాహన తో ఉండాలని పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా శిక్షణ కార్యక్రమంలో భూభారతి పోర్టల్ కు సంబంధించిన అంశాలపై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి సెక్షన్ సూపరింటెండెంట్ జి. నాగరాజు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి

### కలెక్టరేట్‌లో ఘనంగా జయంతి వేడుకలు



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 6: (జనంసాక్షి )** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, మేధావులు, ప్రజలను చైతన్యపరిచి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన కలలుగన్న అభివృద్ధి తెలంగాణ నిర్మాణానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో రాథోడ్ రమేష్, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**నస్పూర్(జనంసాక్షి):**ఈ నెల 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాలలోని హరిత ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఆదివాసి మహాసభను ఆదివాసులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి పివిటీజీ ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కుడిమెత తిరుపతి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్కా చిలుకయ్య నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కోరారు. వారు మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు,కళా ప్రదర్శనలు,ప్రముఖుల ప్రసంగాలు ఇతర ఆదివాసి హక్కుల కొరకు ప్రత్యేక కార్యక్రమాలు సమావేశంలో నిర్వహించబడునని తెలిపారు.మంచిర్యాల జిల్లాలోని తొమ్మిది ఆదివాసి తెగలకు చెందిన గోండ్,నాయకపోడ్, పర్ధాన్, కోయ, కోటి, కోలాం, చెంచు, కొండరెడ్డు,ఆంద్,ఆదివాసి విద్యార్థి సంఘాలు, నాయకులు, ప్రజాప్రతినిధులు,మేధావులు,యువతీ




యువకులు విద్యార్థులు ఆదివాసి సోదర సోదరీమణులందరూ భారీ సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోండ్ సేవ నస్పూర్ మండల అధ్యాక్షులు కోవ.దేవయ్య,చేంచు సేనా జిల్లా అధ్యక్షులు కిన్నెర.నరేష్, కీమ సేన సంఘంజిల్లా అధ్యక్షులు బాపు,తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్రం అరుల్ కూమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర కీలకమైనది

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 6, జనంసాక్షి** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కీలకపాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, జిల్లా అధికారులతో కలిసి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆచార్య జయశంకర్ పోషించిన పాత్ర కీలకమైనదని, తెలంగాణ ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రజల జీవితాలలో మార్పులు తీసుకువచ్చి అభివృద్ధి చెందేందుకు నిరంతరం కృషి చేశారని, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రత్యేక పాత్ర పోషించారని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ తెలంగాణగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మహనీయుల ఆశయ సాధనకు అందరూ



కలిసికట్టుగా రావాలని తెలిపారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ముందు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. తద్వారా పర్యావరణంలో కాలుష్యాన్ని నియంత్రించవచ్చని, భావితరాలకు స్వచ్ఛమైన, సహజమైన సమతుల్య వాతావరణాన్ని, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## భూ భారతి పోర్టల్‌పై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 6,జనం సాక్షి** జిల్లాలో భూభారతి ఆపరేటర్లుగా ఎంపిక కాబడిన జూనియర్ సహాయకులు భూభారతి పోర్టల్ పై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములుతో కలిసి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతి పోర్టల్ వినియోగం, విధివిధానాలపై జూనియర్ సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి పోర్టల్ ద్వారా భూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, సేవల వేగం మరింత మెరుగుపడుతుందని



తెలిపారు. శిక్షణలో బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా నేర్చుకుని, పోర్టల్‌లోని అన్ని మాడ్యూళ్లపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా సకాలంలో పరిష్కరించి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. భూభారతి పోర్టల్ నిర్వహణలో ఖచ్చితత్వం, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రెవెన్యూ సేవల అమలులో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భూభారతి పోర్టల్‌లో దరఖాస్తుల నమోదు, పరిశీలన, డిజిటల్ ప్రాసెసింగ్, భూ రికార్డుల నిర్వహణ, వివిధ సేవల అమలు, సాంకేతిక అంశాలు, సమస్యల పరిష్కార విధానాలపై మాస్టర్ ట్రైనర్లు సమగ్ర అవగాహన కల్పించారు.